# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 12-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:218 | పేజీలు: 4 | వెల: రూ.1/-


“ Success is stumbling from failure to failure with no loss of enthusiasm.

—Winston Churchill

## నాన్నతో కలిసి పొలం పనులు

బంగ్లాదేశ్ యువ మహిళా క్రికెటర్, ఫాస్ట్ బౌలర్ మరూఫా అక్తర్ తన గతాన్ని గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమయ్యారు. ఒకప్పుడు తమ పేదరికం కారణంగా కనీసం శుభకార్యాలకు కూడా ఎవరూ పిలిచేవారు కాదని చెబుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఐసీసీ ప్రసారం చేసిన ఓ ప్రత్యేక డాక్యుమెంటరీలో ఆమె తన జీవితంలోని కష్టాల గురించి పంచుకున్నారు.

## కర్ణాటకకు వెళ్లినా కృష్ణా జలాల గురించి

# మాట్లాడలేదు

### సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు, పిల్లి అని హరీశ్ రావు ఎద్దేవా

- ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపుపై సీఎం మౌనం వహించడంపై తీవ్ర విమర్శ
- ఢిల్లీకి బ్యాగులు మోయడమే రేవంత్ పని అంటూ సెటైర్
- పొరుగు రాష్ట్రాలు నీళ్లు ఆపుకుంటే మన పరిస్థితి ఏంటని ప్రశ్న
- నీళ్లు తరలించుకుపోతున్నా.. సీఎం స్పందించట్లేదు
- కేంద్రం లేఖపై సీఎం ఎందుకు స్పందించట్లేదో చెప్పాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు




**హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి” అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. “ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు”



### చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా అసాధారణంగా

# పెరుగుతోంది

- దేశంలో కొన్ని ప్రాంతాల్లో జనాభా మార్పులకు చొరబాట్లే కారణమన్న అమిత్ షా
- కొన్ని పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆరోపణ
- అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా అసాధారణ వృద్ధి అని వెల్లడి
- చొరబాట్లు దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా అభివర్ణన

**న్యూఢిల్లీ,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లిం జనాభా అసాధారణంగా పెరగడానికి అక్రమ చొరబాట్లే ప్రధాన కారణమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దైనిక్ జాగరణ్' మాజీ సంపాదకుడు నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు.కొన్ని రాష్ట్రాల్లోని జనాభా లెక్కలను ఉటంకిస్తూ అమిత్ షా తన వాదనను వినిపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోంలో ముస్లిం జనాభా పదేళ్లలో 29.6 శాతం పెరిగిందని, చొరబాట్లు లేకుండా ఈ స్థాయిలో వృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు.



### జూబ్లీహిల్స్‌లో బీజేపీకి

# ఎదురుదెబ్బ

- పార్టీకి రాజీనామా చేసిన మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్
- రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని తీవ్ర ఆరోపణ
- ఇకపై ఏ జాతీయ పార్టీలోనూ కొనసాగలేనని స్పష్టీకరణ

**హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం నడుస్తోందని, రెండు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపిస్తూ ఓ కీలక నేత బీజేపీకి రాజీనామా చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం కమలదళంలో కలకలం రేపింది.




### ఇండిగో విమానానికి త్రుటిలో తప్పిన

# పెను ప్రమాదం

- గాల్లో ఉండగానే విమానం ముందు అద్దానికి పగుళ్లు
- మధురై నుంచి ముంబై వెళ్తున్న ఇండిగో విమానంలో ఘటన

**న్యూఢిల్లీ,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. 76 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం ముందు వైపు అద్దానికి (విండ్‌షీల్డ్) పగుళ్లు ఏర్పడ్డాయి. అయితే, పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి విమానాన్ని సురక్షితంగా కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన శనివారం ముంబై విమానాశ్రయంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... మధురై నుంచి 76 మంది ప్రయాణికులతో ఇండిగో విమానం ముంబైకి బయలుదేరింది.

### అసెంబ్లీలో ఒక మాట.. బయట

# మరో మాట

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై కూనంనేని వ్యాఖ్యలు
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు సంబరాలు చేసుకుంటున్నాయని తీవ్ర విమర్శ
- ప్రభుత్వంపై ద్వేషమా? లేక బీసీలపై ప్రేమ లేదా? అని నిలదీత



**హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఇచ్చిన స్టే పట్ల బీజేపీ, బీఆర్ఎస్ ఆనందం వ్యక్తం చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ రెండు పార్టీలకు బీసీల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని, అందుకే కోర్టు తీర్పును ఒక పండుగలా జరుపుకుంటున్నాయని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించినప్పుడు మద్దతు పలికిన ఈ పార్టీలు, ఇప్పుడు బయటకొచ్చి వ్యతిరేకించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వంపై ఉన్న ద్వేషంతో బీసీలకు అన్యాయం చేస్తున్నారా? లేక నిజంగానే వారికి బీసీలంటే ప్రేమ లేదా? అని కూనంనేని ప్రశ్నించారు.



### వైట్ హౌస్ కు కౌంటర్ ఇచ్చిన

# నోబెల్ కమిటీ

- చేసిన పనులను పరిశీలించాకే ప్రైజ్ ప్రకటిస్తామని చురకలు
- నోబెల్ శాంతి బహుమతి ప్రకటనపై వైట్ హౌస్ విమర్శ
- ట్రంప్ కు ప్రకటించకపోవడంపై అక్కసు

**అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

నోబెల్ శాంతి బహుమతిని ఈ ఏడాదికి వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోకు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ బహుమతిపై ఆశలు పెంచుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిరాశ తప్పలేదు. ఈ విషయంలో అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ ఓ అడుగు ముందుకు వేసి ట్రంప్ కు శాంతి బహుమతి వచ్చినట్లు 'మిస్టర్ పీస్ ప్రెసిడెంట్' అంటూ ప్రచారం కూడా చేసింది.



### టీ స్క్వేర్ నిర్మాణ తెలంగాణ

# ఐకానిక్‌గా ఉండాలి

### ఐసీసీసీలో ఏఐ హబ్, టీ స్క్వేర్ పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

నవంబర్ నెల చివరి వరకు వి హబ్ పనులు ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఐసీసీసీ లో ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన ముఖ్యమంత్రి శనివారం సమీక్షించారు. టీ స్క్వేర్ నిర్మాణ తెలంగాణ ఐకానిక్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు. టీ స్క్వేర్ లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలని, ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో భవనాలను పరిశీలించాలన్నారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. వి హబ్ 24 గంటల పాటు పని చేయాలని అధికారలకు ఆయన సూచించారు.



### సీఐపై దౌర్జన్యం చేశారని

# పేర్ని నానిపై కేసు


- మాజీ మంత్రి అనుచరులు 29 మందిపైనా ఎఫ్ఐఆర్
- మచిలీపట్నం పీఎస్ లో సీఐతో పేర్ని నాని వాగ్వాదం
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో

**అమరావతి,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని చిలకలపూడి స్టేషన్ లో ఈ మేరకు కేసు నమోదైంది. మాజీ మంత్రితో పాటు ఆయన అనుచరులు మరో 29 మందిపైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# దుర్గగుడి చీరల వేలంలో రికార్డు

- దుర్గమ్మ చీరల టెండర్‌తో భారీగా పెరిగిన ఆలయ ఆదాయం
- ఏడాదికి రూ. 8.15 కోట్లకు టెండర్ కైవసం చేసుకున్న గుంటూరు సంస్థ
- గతంతో పోలిస్తే ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు రాబడి




**అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించే చీరల ద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం రికార్డు స్థాయిలో పెరిగింది. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఆలయ ఖజానాకు భారీగా రాబడి సమకూరింది. గతంతో పోలిస్తే ఏడాదికి ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు ఆదాయం రావడం గమనార్హం.

# భగ్గుమన్న బీసీ సంఘాలు

- 13న హైవేల దిగ్బంధం, 14న తెలంగాణ బంద్
- స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- నిరసనగా 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన ఆర్. కృష్ణయ్య
- హైకోర్టు తీర్పు ఏకపక్షమంటూ బీసీ నేతల తీవ్ర విమర్శ



**హైదరాబాద్,అక్టోబర్11,(నిజం చెప్పుతాం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు ఆందోళనలకు పిలుపునిచ్చాయి. 14న రాష్ట్రవ్యాప్త బంద్ నిర్వహించనున్నట్లు ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రకటించగా, 13న జాతీయ రహదారులను దిగ్బంధం చేయనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# గోదావరిఖని నుండి మేడారంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం



రామగుండం అక్టోబర్ 11, (నిజం న్యూస్) సమస్త ప్రయాణికులకు తెలియ చేయునది ఏమనగా..తేదీ: 15.10.25 రోజున గోదావరిఖని నుండి, రామప్ప,లక్నవరం, బొగత వాటర్ ఫాల్స్ (నయాగరా జలపాతాలు), మేడారం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ను ఏర్పాటు చేయడమైనది.తేది: 15.10.2025 ఉదయం 5 గంటలకు బయలుదేరిన ఈ బస్సు,అదే రోజు రాత్రి గోదావరిఖని చేరుకుంటుంది.ఈ యాత్ర ప్యాకేజీ చార్జీ పెద్దలకు రూ.900 రూ. పిల్లలకు 700 మరిన్ని వివరాలకు 7013504982,7382847596 నంబర్లను సంప్రదించగలరు. ఇట్లు డిపో మేనేజర్ గోదావరిఖని.

# ర్యాగ్ పిక్కర్ కార్మికులను ఔట్ సోర్సింగ్‌లోకి తీసుకోవాలి



రామగుండం అక్టోబర్ 11, (నిజం న్యూస్) రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని,డివిజన్ లలో పని చేస్తున్న ర్యాగ్ పిక్కర్ కార్మికులను ఔట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలని,వారికి చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏఐటియుసి ఆద్వర్యంలో.. కమీషనర్ అరుణ శ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో.. కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రామగుండం నగర పాలక సంస్థ లో గత 24 సంవత్సరాలుగా..డివిజన్ లలో ఇంటింటి కి చెత్త సేకరణ పేరుతో ర్యాగ్ పిక్కర్ లు గా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని,వీరికి మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా.. జీతాలు ఇవ్వడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. వీరిని ఔట్ సోర్సింగ్ కింద తీసుకోవాలని,వారికి చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని,జీతాలు పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా వారిని వివిధ డివిజన్ లకు మార్చకుండా అదే డివిజన్ లలో ఉంచాలని ఆయన కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో ర్యాగ్ పిక్కర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేటర్లు ప్రముఖ పాత్ర పోషించాలి,

**- జూనియర్ సివిల్ జడ్జి, స్వాతి మురారి పిలుపు.**




గార్ల, అక్టోబర్ 11, నిజం న్యూస్: – తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన కమ్యూనిటీ మీడియేటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం గార్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో న్యాయమూర్తి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూర్వ కాలంలో కమ్యూనిటీ పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉండేది గ్రామాల్లో ఉండే రచ్చబండ పంచాయితీలలో వారిచే ఇచ్చే తీర్పులకు చట్టవబద్ధత లేనప్పటికీ ఇరురపక్షాలు దానికి కట్టుబడి ఉండేవనీ, అలా తీర్పులకు శాశ్వతంగా మాట ప్రకారం కట్టుబడి ఉండేవారని, ఆ విధంగా మీడియట్ సెంటర్స్ పనిచేయాలని సివిల్ జడ్జి తదితర విషయాలు తెలిపారు.అనంతరం గార్ల కస్తూరిబా స్కూల్ నందు విద్యార్థుల దినోత్సవ సందర్భంగా పలు విషయాలపై జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తో పాటు విద్యార్థులకు పాల్గొన్న వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ తాహసిల్దార్ శారద, గార్ల ఎస్సై రియాజ్ షాష, న్యాయవాదులు కృష్ణారెడ్డి, జంపాల విశ్వ, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, కమ్యూనిటీ మీడియేటర్స్ అలవాల రామకృష్ణ, మురళి తారక రామారావు, ఉమా, పుట్టల వెంకటేశ్వర్లు,పలు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రెస్ అండ్ మీడియా రిపోర్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 11(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. శనివారం స్థానిక సిఐటీయు కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మహబూబాబాద్ ప్రాజెక్టు మహాసభ కన్నె సులోచన అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో రాజు మాట్లాడుతూ అంగన్వాడీలను అనేక రకాల పనులతో ఇబ్బందుల గురి చేస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. అంగన్వాడీ వ్యవస్థలు నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టి కార్మికుల పొట్టను కొడుతున్న పరిస్థితి కనబడుతున్నది, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు హక్కులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థను రద్దు చేయడం కోసం కుట్రల పన్నుతుందని తెలిపారు. పీఎం శ్రీవిద్య, నూతన విద్యా విధానం పేరుతో అంగన్వాడి సెంటర్లను మూసివేస్తుందని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా అంగన్వాడు లు ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం ప్రాజెక్టు కమిటీ గౌరవాధ్యక్షురాలుగా ధారా సుజాత అధ్యక్షురాలుగా సరోజ, కార్యదర్శిగా రోజా కోశాధికారిగా హేమాలతో పాటు మరో మరో 20 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహ బిందు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ పాల బిల్లులు వెంటనే చెల్లించాలంటూ రైతుల ధర్నా




ఆలేరు అక్టోబర్ 11 (నిజం చెపుతాం) గత నాలుగు నెలలుగా 8 పాల బిల్లులను చెల్లించకపోవడంపై అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆలేరులో ఉన్న మధర్ డైరీ పాల సెంటర్ ముందు రైతులు ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి,జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్యలు మాట్లాడుతూ మదర్ డైరీ పాలకవర్గం రైతులను నష్టపరుస్తోందని,ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా అవినీతి చేస్తోందని విమర్శించారు.వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, అవినీతినీ అరికట్టి మదర్ డైరీని రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,కొలనుపాక ఇక్కుర్తి పాల సంఘం చైర్మెన్ లు మామిడాల సోమయ్య,చిర బోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,మారుజోడు సిద్దేశ్వర్,ఇక్కిరి శ్రీనివాస్,మామిడాల బాల మల్లేష్,కల్లెపు చంద్రయ్య,కొమ్మిడి గోపాల్ రెడ్డి, బాహుపేట మాజీ పాల ఛైర్మెన్ బూషె శ్రీశైలం,పంజాల మురళి,కొలనుపాక పాల డైరెక్టర్ పోతు ప్రవీణ్,బుడిగే లక్ష్మయ్య,వడ్డేపల్లి సాయి,ఎం.డీ.జహంగీర్,వంగాల మధుసూదన్ రెడ్డి,బుడిగే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**-ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్**




తొర్రూరు అక్టోబర్ 11(నిజం చెప్పుతాం)యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు దుబ్బ తండా (బంజారా నగర్)లో మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 7 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని,ప్రతీ విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం అనేది కేవలం విజ్ఞానశాస్త్రానికి పరిమితం కాదని, అది ప్రతి రంగంలోనూ ఆచరణలోకి రావాలని తెలిపారు. అదనపు ఎస్సై శివరామకృష్ణ, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరిగకూటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు,తప్పుడు ప్రచారాలు, ఆధారంలేని నమ్మకాలను తర్కంతో,విజ్ఞానంతో ఎదుర్కోవడం ప్రతి విద్యావంతుడి బాధ్యత అని అన్నారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని అన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తమ గ్రామంలో ప్రజలతో కలసి శాస్త్రీయ అవగాహన కల్పించాలని, సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, మరియు శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతాయని, ఈ తరహా శిబిరాలు యువతను దేశ సేవకు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు.అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.మాధవి లత, కె.ప్రపుల,రజిని, స్రవంతి, సమత డిగ్రీ కళాశాల పిఓ తండా హరీష్,ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్, పోలీసులు భజన్ లాల్, కృష్ణ, జర్నలిస్టు జిలకర రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్





ఆలేరు అక్టోబర్ 11 (నిజం చెపుతాం ) జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బేతి రాములు,ప్రధాన కార్యదర్శి బింగి నరసింహులు ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నేతన్నల రుణమాఫీపై అసత్య ప్రచారం చేస్తోందని,గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత వ్యక్తిగత రుణాలు రూ.33 కోట్లు మాఫీ చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు.చేనేత అభయహస్తం పథకం కింద చేనేత కార్మికులకు ఇవ్వాల్సిన భరోసా నిధులు కూడా ఆరు నెలలుగా జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేసి,ప్రతి చేనేత కార్మికుడికి రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం మాజీ కార్యదర్శి ఆడెపు బాలస్వామి,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,నాయకులు బేతి శ్రీనివాస్,మెరుగు కృష్ణమూర్తి,భోగ సంతోష్ కుమార్,నారాయణ లక్ష్మీ నర్సయ్య,చిట్టిమిల్ల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు




ఆలేరు అక్టోబర్ 11 (నిజం చెపుతాం) ఆలేరు మండలంలో ఆధార్ లింక్ సెంటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కమిటీ సమావేశంలో పేర్కొంది.ఇట్టి విషయమై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు ప్రజలు ఆధార్ లింక్ కోసం భువనగిరి,జనగామ వరకు వెళ్లాల్సి వస్తోందని,ప్రభుత్వం తక్షణమే ఆలేరు లో మీసేవ ఆధార్ లింక్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,టౌన్ కార్యదర్శి కొట్టిపవుల శ్రీనివాసరాజు,సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు,నాయకులు కందుల మధు,పొన్నబోయిన రవి రాజు,అభి యాదగిరి,సామి తదితరులు పాల్గొన్నారు.

# సమస్య చిన్నదే అధికారులు పరిష్కరించటం లేదు



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.భారీ వర్షాలు కురుస్తే చాలు మోకాలు ఎత్తు వరకు నీరు నిలిచి పోతోంది.కాస్త వర్షానికి సైతం నీరు నిలిచి పోవాల్సిందే. అదేదో సందుల్లో,గొందుల్లో కాదు.ప్రధాన రహదారిపైనే ఈ దుస్థితి.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో అత్యంత రద్దీగా ఉండే ఈ ప్రాంతం.నిత్యం వేలమంది తిరిగే ప్రజలు.మరోపక్క ప్రతినిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు.అటువంటి ప్రాంతంలో ఒకరోడ్డు వర్షం కురిస్తే చాలు రోజుల తరబడి వర్షపు నీరు నిలిచిపోవాల్సిందే.ఒక గంట పాటు ఒక మోస్తరు వర్షం కురిస్తే చాలు రోడ్డుపై వర్షపు నీరు నిలిచి పోవాల్సిందే.పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఒకటైన కోటావారి తుల్ల సెంటర్ నుండి జిల్లా గ్రంథాలయానికి వెళ్ళే రహదారి పరిస్థితి ఇది.ఈ సమస్య ఇప్పటిది కాదు.సంవత్సరాల తరబడి వున్నదే.దీని పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తూనే ఉన్నారు.కానీ అటు అధికారులు కానీ ఇటు అధికారులు కానీ పరిష్కరించటం లేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సమస్య ఏమిటంటే,కోటావారి తుల్ల సెంటర్ నుండి జిల్లా గ్రంథాలయానికి వెళ్ళే రహదారి కొంతమేర డ్రైనేజీ కంటే ఎత్తు తక్కువలో ఉండటమే.వర్షపు నీరు పోవటానికి అవకాశం ఉండటం లేదు.రోడ్డు కంటే డ్రైనేజీ ఎత్తుగా ఉండటం ప్రధాన సమస్య.రెండు,మూడు రోజుల పాటు నీరు నిలిచి పోతే,దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు.నడవటానికి సైతం వీలు ఉండటం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయాల్లో ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారు తప్పితే,పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు వెంబడి ఉన్న షాపుల యజమానులు వర్షపు నీరు నిలుస్తే,వాళ్ళే స్వయంగా తోడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.కనీసం నగర పాలక సంస్థ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండి పడుతున్నారు. సంవత్సరాలు తరబడి ఇదే తంతు అని ప్రజలు విమర్శిస్తున్నారు.దీని పరిష్కారానికి నగర పాలక సంస్థ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సాయినాథుని సన్నిధిలో కార్పొరేటర్ శాంతి శేఖర్ జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( నిజం చెపుతాం )నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పుట్టినరోజును షిరిడి సాయినాథుని సన్నిధిలో కుటుంబంతో నిరాడంబరంగా జరుపుకున్నారు సుమారు 10 సంవత్సరాలు నాచారం డివిజన్ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు సాయినాథునికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది నాచారం డివిజన్ ప్రజలంతా ఎల్లకాలం సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చిటిపోలు శ్రీనివాస్ డాక్టర్ సరితా శ్రీనివాస్ సాయి దేవ్ సాహితీ చిటిపోలు అనికేత్ నారాయణ పాల్గొన్నారు

# శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన కమిటీని సన్మానించిన తుంగతుర్తి రవి

**- కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచన**

**- శ్రీకృష్ణ నగర్ నూతన అధ్యక్షుడిగా దేవేందర్ వేముల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( నిజం చెపుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడుగా దేవేందర్ వేముల ఉపాధ్యక్షుడిగా జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఆది చంద్రారెడ్డి జాయింట్ సెక్రటరీగా సురేష్ కోశాధికారిగా కే శ్రీపాల్ సలహాదారులుగా వెంకట్ రెడ్డి వినోద్ రాజేష్ ఎన్నికైన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచిస్తూ కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తుంగతుర్తి రవి అన్నారు

# బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 11 (నిజం చెపుతాం)ఉప్పల్ లోని ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని ఉప్పల్ కార్పొరేటర్, మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఆర్ ఏ స్క్వేర్ స్పోర్ట్స్ హబ్ నిర్వాహకులు మామిండ్ల రవి తేజ ముదిరాజ్ ఈగ అభినయ్ ముదిరాజ్,చింద్ర బోయిన ఆశిష్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో ఏర్పాటు చేశారు శనివారం బాక్స్ క్రికెట్ మైదాన ప్రారంభోత్సవానికి రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మామిళ్ళ శ్రీశైలం ముదిరాజ్ అరటికాయల వెంకటేష్ ముదిరాజ్ఈగ సంతోష్ ముదిరాజ్ బొమ్మల సుధాకర్ నాయపు వెంకటేష్ లింగంపల్లి రామకృష్ణ ఈగ అంజయ్య తుమ్మల దేవిరెడ్డి సల్ల ప్రభాకర్ అలుగుల అనీల్ కుమార్ బోడిగే మల్లేష్ బడుగుల ఉపేందర్, మోహన్ నాయక్, చింతకింది శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి చిన్న పాల్గొన్నారు

# మోడల్ బోథ్ గా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- కూడళ్లను పరిశీలించి సమస్యలు తెలుసుకొని**

**- రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్ తో రోడ్లు మంజూరు**

**- రూ. 10 కోట్లతో బోథ్ పట్టణ సుందరీకరణ**

**- బోథ్ పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**- తక్షణమే R&B మరియు PR శాఖ అధికారులతో క్యాంపు ఆఫీసులో సమావేశం**



బోథ్ అక్టోబర్ 11,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలో శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మాత్తుగా పర్యటించారు. ఈ సందర్భంగా బోథ్ పట్టణంలోని కూడళ్లను, వీధులను నాయకులతో మరియు ఆర్ అండ్ బి మరియు టి ఆర్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీల్లో గల బీడీ కార్మికులు, స్థానికులతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ పట్టణాన్ని మోడల్ బోథ్ గా తీర్చిదిద్దుతామని, అందు కొరకే ఈరోజు పట్టణంలోని అన్ని కాలనిల్లో గల రోడ్లను స్వయంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. అనంతరం తక్షణమే క్యాంపు కార్యాలయంలో %=ఒదీ% మరియు %ూ=% శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. రూ. 10 కోట్లతో స్వరలోనే రోడ్లు నిర్మిస్తామని, మరియు రూ. 18 కోట్లతో సెంటర్ లైటింగ్ తో సుందరికరణ కొరకు సైతం పాటుపడతాం. అన్ని కూడళ్ళ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో కచ్చితంగా మోడల్ బోథ్ గా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. డిగ్రీ కాలేజి కొరకు సైతం ప్రభుత్వంతో కొట్లాడుతున్నాం, ఫైర్ స్టేషన్ కొరకు సైతం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయం, తర్వాత అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ హ్యాండ్ బి శాఖ డి ఈ అరవింద్, పిఆర్ డిఈ ధర్మేందర్, ఏ ఈ చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు



నేరడిగొండ అక్టోబర్ 11(నిజం చెపుతాం) :బోథ్ జాతీయ పక్షి నెమలి నీ చంపారన్న.బోథ్ అటవీ క్షేత్రాధికారి ప్రణయ్ వారి వివరాల ప్రకారం అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం ఖండు రాంపూర్ గ్రామానికి చెందిన బద్వాల్ గంగా సింగ్ అనే వ్యక్తి బోథ్ మండలంలోని పోచ్చేర గ్రామంలో పాలేరు పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడనీ . అయితే గురువారం పొలం గట్టుపై పనిచేస్తుండగా 4 నెమలి గుడ్లను గమనించాడని గుడ్లు పొదగడానికి నెమలి తప్పక వస్తుందని తెలుసుకున్న గంగా సింగ్ అదే గ్రామంలో వలస కూలీలుగా పనిచేస్తున్న పిప్రే దత్తు , టార్పే బాలాజీ, ల సహాయంతో ముగ్గురు కలిసి గురువారం రాత్రి 9 గంటల సమయంలో గుడ్లపై పొదిగి ఉన్న నెమలిని టార్చ్ లైట్ సహాయంతో కర్రలతో కొట్టి చంపడం జరిగిందని తెలిపారు. చనిపోయిన నెమలిని సంచిలో వేసుకొని ద్విచక్ర వాహనంపై వెళు తుండగా రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న అటవీ శాఖ అధికారులకు అనుమానం వచ్చి తనిఖీ చేయగా చనిపోయిన జాతీయ పక్షిని దాని గుడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . అలాగే నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితులను రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఈ నెల 13న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి..**

**- 17న జిల్లావ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయల ముందు నిరసన ప్రదర్శన అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయాలి**

**- ఈ నెల 22న హైదరాబాద్ లో భారీ నిరసన ప్రదర్శనకు అదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలివెళ్ళాలి**

**ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



అదిలాబాద్ అక్టోబర్ 11,(నిజం చెపుతాం) :ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో రెవెన్యూ గార్డెన్ లో ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,ఏ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ,దళితుడు సుప్రీంకోర్టు సీజేఐ అయినందుకు ఓర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు, న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు,ఢిల్లీ పోలీస్ యంత్రాంగం వెంటనే అరెస్టు చేసి కుట్ర చేసిన (శక్తులు) వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నం,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడికి నిరసనగా జరుగు నిరసన కార్యక్రమాల్లో ప్రజాస్వామ్య వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వారు, కులమతాలకతితంగ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ, ఏం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బడుగు గంగయ్య మాదిగ ఆరేపల్లి గణేష్ మాదిగ, జిల్లా నాయకులు రూరల్ మండలం ఇంచార్జ్ కడదారపు భూమన్న మాదిగ, తరుడి శంకర్ మాదిగ, తాళ్ల పెల్లి పోచన్న మాదిగ, బిక్కిదేవిదాస్ మాదిగ, అగ్గిమల్ల రాకేష్ మాదిగ, శ్రీను నవీన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతకే కాదు, భవిష్యత్తుకూ తోడుగా మహిళా పోలీసులు






అక్టోబర్ 11 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సెలవులనుండి వచ్చినకే జి బివి) విద్యార్థులతో కలిసి ఒక రోజు గడిపిన పోలీస్ అక్క లు టీవ్విద్యార్థుల సమస్యలు దగ్గరుండి తెలుసుకున్న పోలీస్ అక్కలు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తన వినూత్న ఆలోచనల మేరకు రూపొందిన "పోలీస్ అక్కలు కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం రాత్రి అన్ని పోలీస్ అక్క టీమ్‌లు తమ తమ స్టేషన్ పరిధిలోని %ఖ+దీఎ% (కే జి బి వి) పాఠశాలల్లో దసరా సెలవుల నుండి వచ్చిన పిల్లలతో కలిసి 24 గంటలు స్కూల్ లోనే గడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు.. పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేసి, రాత్రి అక్కడే బస చేశారు. పిల్లలతో మమేకమై స్నేహపూర్వకంగా సమయం గడిపారు

మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించారు

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై గురించి చెప్పడం జరిగింది. చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ అందించారు. వారి సమస్యలు, భవిష్యత్తు ఆశయాల గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు వారితో కలిసి చిరునవ్వులు పంచుతూ, మానవత్వాన్ని చాటారు.ఉదయమే యోగ ఫిజికల్ ఎక్సర్సైజ్ లు నేర్పించటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ. విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావనను బలపరిచే లక్ష్యంతో 'పోలీస్ అక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించాము. చిన్నారులతో నేరుగా సమయం గడిపే ఈ కార్యాచరణ ద్వారా, వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. దీని ఫలితంగా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, అలాగే వారిలో ఉండే భయభ్రాంతులు, అభద్రతా భావం క్రమంగా తొలగిపోతుంది" అని పేర్కొన్నారు.

# నేను ఇదే జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను

**- ఈ పాఠశాల అభివృద్ధి కొరకు మాటిచ్చాను, ఈరోజు రూ. 5 కోట్లు మంజూరు చేయించా**

**- రూ. 2 కోట్లతో మహిళా డిగ్రీ కాలేజి భవన నిర్మాణానికి నిధులు మంజూరు**

**- ఇటీవల భారీ వర్షంలో నీటమునిగిన ఇచ్చోడ రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలను నడుమంటి నీటిలో సందర్శించి .**

**- ఆనాడు వారికి మాట ఇచ్చి ఈరోజు పాఠశాల అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**- ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలల అభివృద్ధి కొరకు రూ. 10.50 కోట్లు మంజూరు చేసారు.**



ఇచ్చోడ అక్టోబర్ 11,(నిజం చెపుతాం):మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలను శనివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో గల జడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఇదే జడ్పీఎస్ ఎస్ పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాయని పాఠశాలను అభివృద్ధి చేస్తానని గతంలో మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించానని, అదేవిధంగా జనరల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేయించానని, గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మరమ్మతుల కొరకు రూ. 1 కోటి, నెరడిగొండ మండలంలోని లఖంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 1 కోటి, కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్ కొరకు రూ. 1 కోటి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ఇచ్చోడ బాలికల రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలను భారీ వర్షంలో వెళ్లి పరిశీలించి ఆనాడు వారికి మాట ఇచ్చి అదేవిధంగా వారికి రూ. 50.00 లక్షలు మంజూరు చేయించానని త్వరలోనే అన్ని పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

# నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోనల్ స్థాయి అటవీ అధికారుల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు







అక్టోబర్ 11 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ లో అటవీ శాఖ ఆధ్వర్యంలో క్రీడలుపాల్గొన్న నాలుగు జిల్లాల క్రీడాకారులునిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోనల్ స్థాయి అటవీ క్రీడలు, ఆటల పోటీలు మొదలయ్యాయి. స్టేట్ ఇన్ఫర్మేషన్, ఆర్టీఐ చట్టం తెలంగాణ ముఖ్య కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్ఎస్), బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానన్ (ఐఎఫ్ఎస్) ఈ పోటీలను ప్రారంభించారు.ఈ క్రీడల్లో నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల నుంచి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, వాకింగ్, చెస్, లాంగ్ జంప్, షార్ట్‌పుట్, క్యారమ్స్, టగ్ఆఫ్-వర్, జావలిన్ త్రో వంటి ఆటలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డీఎఫ్ఓ వికాస్ మీనా (ఐఎఫ్ఎస్), ఆదిలాబాద్ ఎఫ్‌డీఓ రేవంత్ చంద్ర (ఐఎఫ్ఎస్), నిర్మల్ డీఎఫ్ఓ నాగిని భాను, ఆదిలాబాద్ ఎఫ్‌డీఓ కుమారి చిన్న (ఐఎఫ్ఎస్), నిజామాబాద్ ఎఫ్‌డీఓ సుధాకర్, ఎఫ్ఎస్‌పీ నిర్మల్ ఎఫ్‌డీఓ శివకుమార్, నాలుగు జిల్లాల అటవీ క్షేత్ర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం..





**- పట్టణ టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు సూర్యవంశం గిరి**

వనపర్తి రిపోర్టర్ అక్టోబర్ 11 (నిజం చెపుతాం)నేడు వనపర్తి 4 వార్డులో బాలానగర్ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అందుకు గాను నేడు ఇంటింటి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన బాకీ కార్డుల గురించి వార్డు ప్రజలకు వివరించిన పట్టణ టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు సూర్యవంశం గిరి.ఈ సందర్భంలో వార్డులో ప్రజలు డ్రైనేజీ,పింఛన్ తదితర సమస్యలను సూర్యవంశం గిరికి ప్రజలు చెప్పడం జరిగింది.పట్టణ టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు సూర్యవంశం గిరి మీ సమస్యలను మున్సిపల్ అధికారులు తక్షణమే అమలు చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## తాడిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుని మృతి



చౌటుప్పల్,అక్టోబర్11(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పీపుల్ పహాడ్ గ్రామానికి చెందిన పులనగారి వెంకటేశం(54)వృత్తి రీత్యా గీతా కార్మికుడు.అతను రోజువారి కార్యక్రమంలో భాగంగా శనివారం తాడిచెట్టు ఎక్కడానికి గాను గ్రామానికి చెందిన నల్లంగి బుచ్చయ్య పొలానికి ఉదయం సుమారు 10:00గంటలకు వెళ్లాడు.ఆ తర్వాత ఉదయం 11:00 గంటలకు అతనితో పాటు తాడిచెట్టు ఎక్కడానికి వెళ్లిన గీత కార్మికుడు నల్లంకి ఈశ్వరయ్య అను అతను ఇంకా వెంకటేశం తాడి చెట్టు ఎక్కడానికి వెళ్లి రాలేదని బావించి,తాడిచెట్టు వద్దకు వెళ్లి చూడగా అప్పటికే తాడిచెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి ఛాతి వద్ద గాయమై చనిపోయి ఉన్నాడు. జరిగిన సంఘటనను వెంటనే గ్రామస్తులకు తెలిపి,అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిని కుమారుడు లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కే.ఉపేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని,సిఐ మన్మధ కుమార్ తెలిపారు.

## ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ను కలిసిన.. ఇంజ మహేష్ మాదిగ



రాజపేట,అక్టోబర్11 (నిజంచెపుతాం) తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ని యాదాద్రి భువనగిరి ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ శనివారం మాసబ్ ట్యాంక్ లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు.

## కష్టపడే వారికి గౌరవించుకోవడం మన బాధ్యత...

నేరడిగొండ అక్టోబర్ 11(నిజం చెపుతాం) సోనాలలో పలువురికి ఘన సన్మానం...ఈరోజు సోనాల మండల కేంద్రంలో బొంగురాల . వసుంధర మొదటి ప్రయత్నంలోనే చక్కటి పూల పండుగ బతుకమ్మపై ఆమె గానం ద్వారా అందమైన పాట పాడి మెప్పించడంతో బొంగురాల. వసుంధర ని సోనాల గ్రామస్తులు సన్మానించుడం జరిగింది. అదేవిధంగా ఇటీవలి ఉన్నతమైన విద్యకు పేదరికం అడ్డు కాదు అని ఎన్.ఐ.టి రాయపూర్ సీట్ రావడంతో మెకానిక్ ఇంజనీర్ విభాగంలో సోనాల గ్రామానికి చెందిన పాటిల్ అభినంద్ కి ,అదేవిధంగా న్యాయ శాస్త్రంలో ఎల్.ఎల్.బి పూర్తి చేసుకున్న పాటిల్. సందేశ్.కు ఘన సన్మానం చేసి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల గ్రామానికి చెందిన భీంరావు పాటిల్, మహార్ సంఘం అధ్యక్షులు బత్తుల శంకర్, బొంగురాల . మల్లయ్య, పాటిల్ అమృతరావ్, భగత్ రవి, వార్డ్ సభ్యులు పాముల జోష్ణ , మహిళలు యువకులు తదులు పాల్గొన్నారు.



# జాతీయ పక్షులకు జీవం పోసిన పోలీసులు

**- క్రిమిసంహారక పంట తిని అస్వస్థకు గుర్తైన మూడు నెమళ్లు**
**- అధునాతన వైద్యం అందించిన పోలీసులు పార్కులో సురక్షితం**
**- వన్యప్రాణులను కాపాడిన గోపాల్పేట పోలీసులు**
**- జిల్లా ఎస్పీ చొరవతో మూడు నేమ్మలకు పునర్జీవం**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం) వ్యవసాయ పంట పొలాలలో రైతులు పంటలకు పిచికారి చేసిన క్రిమిసంహారకమందు వన్యప్రాణుల ఆరోగ్యానికి హాని కలిగించాయి. ఈ సంఘటన వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామ శివారులో రేమద్దుల గ్రామానికి వెళ్లే రహదారి పక్కల కంతుల్లోని కుంట వద్ద కంతుల కురుమయ్య అనే రైతు వ్యవసాయ పొలంలో పంటలకు పిచికారి చేసిన క్రిమిసంహారక రసాయన పదార్థాలు కలిపిన పంటను ఆహారంగా తీసుకున్న మూడు జాతీయ పక్షులు (నెమళ్లు) అస్వసతకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న గోపాల్ పేట ఎస్సై నరేష్ తో పాటు గోపాల్ పేట వెంటనే అక్కడికి చేరుకొని తీవ్ర అస్వస్థతకు గురైన నెమళ్ళను వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో నాణ్యమైన వైద్యం వివిధ రకాల టీకాలు, గ్లూకోస్ బాటిల్ సెలీన్ తో పాటు అదనాతన వైద్యం అందించి మూడు జాతీయ పక్షుల ప్రాణాలను కాపాడడం విశేషం ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హుటాహుటిన ప్రభుత్వ పశు వైద్యశాలకు చేరుకొని మూడు నెమలి వన్యప్రాణులకు అక్కడే ఉండి వైద్యులతో మాట్లాడి చికిత్స అందించి వన్యప్రాణుల ప్రాణాలను కాపాడడంలో విశేష కృషి చేశారు. చికిత్స అనంతరం నెమళ్ళను వనపర్తి జిల్లా సమీపంలోని అటవీశాఖ ఏకో పార్క్ లో సందర్శకుల కోసం పార్కులో వదిలిపెట్టారు. జాతీయ పక్షిగా1963 ఫిబ్రవరి 1 అప్పటి భారత ప్రభుత్వం ప్రకటించిన విషయం అందరికి తెలిసిన విషయమే అయినప్పటికీ ఈ మధ్యకాలంలో అడవులలో ఉండవలసిన వన్యప్రాణులు అంతరించిపోతున్న అడవులు అడవులలో త్రాగడానికి వన్యప్రాణులకు నీరు కూడా దొరకని పరిస్థితి మరోపక్క పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల వల్ల తలదాచుకోవడానికి వీలలేని సమయాలలో తప్పని పరిస్థితుల్లో వన్యప్రాణులు గ్రామాలలో గ్రామ సమీపాలలోని వ్యవసాయ పొలాలలో సంచరిస్తున్నాయని అటవీశాఖ అధికారులు అంటున్నారు. వన్యప్రాణులకు అడవులలో ఒక బాధ వ్యవసాయ పొలాలలో మరొక బాధతో రసాయనిక పదార్థాలు కాలుష్య కారకాలు వన్యప్రాణుల ఆరోగ్యానికి హాని కలిగిస్తూ ఎన్నో కొన్ని ప్రాణులు ప్రాణాలు కూడా కోల్పోతున్నాయని అటవీ శాఖ అధికారుల ద్వారా తెలుస్తుంది. అందుకే అడవుల్లో ఉండవలసిన వన్యప్రాణులు ఆవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని అంటున్నారు. వన్యప్రాణుల ప్రాణ రక్షణ కోసం పార్కులు రక్షణ కేంద్రాలుగా రక్షిస్తున్నాయని ఎక్కడైనా వన్యప్రాణాలు కనిపిస్తే చట్టాలకు అతిక్రమించి ఎవరు కూడా చంపకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన అటవీశాఖ ఆధ్వర్యంలోని పార్కులలో వదిలిపెట్టాలని అటవీశాఖ అధికారులు పోలీసులు సూచిస్తున్నారు. వన్నె ప్రాణుల ప్రాణాలను కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కర్తవ్యం ఎంతైనా ఉందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామ శివారులో పోలీసులకు చిక్కిన మూడు జాతీయ పక్షులకు వైద్యం అందించి సురక్షితంగా ప్రాణాలను కాపాడి వదిలిపెట్టడంలో కృషిచేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో పాటు గోపాల్పేట ఎస్సై నరేష్ తో పాటు గోపాల్పేట హెూంగార్డు సహదేవ్ యాదవ్, వనపర్తి పట్టణ పోలీసులు ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర, తదితర పోలీసులు చేసిన కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 11 (నిజం చెపుతాం)బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని అన్నారు. శనివారం వనపర్తి జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్స్ వసతి గృహంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని బాలికలతో సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు, బొమ్మలు గీయడం, ఉపన్యాసాలు ఇవ్వడం మరియు నృత్య ప్రదర్శనల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలో గెలిచిన విద్యార్థులకు మరియు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, వసతిగృహ నిర్వాహకురాలు పద్మజ మరియు పారా లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)**





ఎమ్మెల్యే, మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ , బిజేపి నుంచి మండల ఓబిసి అధ్యక్షులు గోపి తదితరులు వివిధ పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, మంత్రి పార్టీ కోసం పనిచేస్తే : మైత్రి యాదయ్యపార్టీలో సముచిత స్థానం ఉంటుంది: ఎమ్మెల్యే, మంత్రి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం.బిసి సామాజిక వర్గానికి చెందిన మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్ మరియు హన్వాడ మండల బిజేపి (ఓబిసి ) అధ్యక్షులు గోపితో పాటు సుమారు 500 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మహబూబ్ నగర్ నగరంలోని క్రౌన్ ఫంక్షన్ హాలు లో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర పశుసంవర్థక, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి, గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన, బిసిల ఆత్మగౌరవం కోసం పనిచేసే పార్టీ అని, పేదల కోసం మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మైత్రి యాదయ్య వారి మిత్ర మండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉదన్నారు. వీరి చేరిక వలన కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరుగుతుంది అని అన్నారు. అనంతరం గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించి, న్యాయం కోసం నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తి మైత్రి యాదయ్య అని, ఇలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రెండు బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభసూచకం అని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదయ్యకు ఇతర నాయకులకు సముచిత స్థానం ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు.బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు చట్టపరంగా అన్నింటినీ అధిగమించి, ఎన్నికలకు పోతే అది జీర్ణించుకోలేక కొందరు కోర్టుకు పోయారని, ఇది చాలా బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో, బిసి మంత్రులు సుప్రీంకోర్టులో పోరాటం చేసైనా రిజర్వేషన్ అమలు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శ్రీమతి సోనియా గాంధీ గారు 2004 ఎన్నికల కంటే ముందు తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని మాట ఇచ్చారని ఆ మాట ప్రకారం 2014 లో పార్లమెంటులో బిల్లు పెట్టి అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ గారు అండగా నిలబడ్డారని ఆయన చెప్పారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ద్వారా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు అసెంబ్లీలో చర్చించి, ఆర్డినెన్సును తెచ్చి జీవో జారీ చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి కృతనిశ్చయంతో ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, గోపాల్ యాదవ్, శాంతన్న యాదవ్,హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ నాయకులు సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్ , గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, క్రిస్టియన్ మైనారిటి పట్టణ అధ్యక్షులు సామ్యెల్ దాసరి, రమేష్ యాదవ్, లీడర్ రఘు, గోవింద్ యాదవ్, యాదన్న యాదవ్, చర్ల శ్రీనివాసులు, వర్ధ రవి, పులిజాల రవికిరణ్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బాలికల హక్కుల సంరక్షణ కోసం కృషి చేయాలి





**- ఆక్షన్‌ఎయిడ్**
**- గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 11(నిజం చెపుతాం)బాలికల విద్య,వైద్య ఆరోగ్యం,భద్రత విషయంలో రాజీపడకుండా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆక్షన్‌ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్ సురుపంగ శివలింగం అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజు భువనగిరిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆక్షన్‌ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...2012 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితిలో 192దేశాలు ఒప్పందంపై సంతకం చేసి ప్రకటించుకున్నారని అన్నారు. బాలికల విద్య,ఆరోగ్యం మరియు భద్రతతో పాటుగా సమాన హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యం ప్రధానమైనది అన్నారు. లింగ సమానత్వం బాలికలందరూ అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందే సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. కాబట్టి బాలికా దినోత్సవం సందర్భంగా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి సామాజిక సంఘాల ప్రతినిధులు ఇటుకల దేవేందర్,మంద శివ, దాసరి స్వామి పాల్గొన్నారు.

# పీఎం ధన ధాన్య కృషి యోజన ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు-సర్పంచ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్..జిల్లా బ్యూరో...అక్టోబర్ 11..నిజం చెపుతాం న్యూస్...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.ఈ సందర్భంగా టీవీలో వచ్చిన ప్రత్యక్ష ప్రచారాన్ని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి తిలకించారు.దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో మొదటి విడతగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారని,మొత్తం వ్యవసాయ రంగాన్ని మార్చడానికి అలాగే రైతుల ఉత్పాతకతను పెంచడానికి, వారి జీవన ఉపాధిని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అతి పెద్ద ప్రణాళికను రూపొందించిందని,ఈ పథకం ప్రాథమిక లక్ష్యం వ్యవసాయ ఉత్పాతకతను పెంచడంతో పాటు పంటల దిగుబడి వ్యవసాయంలో వచ్చే మార్పులు పట్ల రైతులకు అవగాహన కలుగజేయడం లాభదాయకమైన పంటలను ప్రోత్సహించడం,రైతులకు అవగాహన కలుగజేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం,సాంప్రదాయ వ్యవసాయంతో పాటు ఆధునిక పద్ధతులను అవలంబించడంలో ఈ పథకం దోహదం చేస్తుందని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు.వ్యవసాయా రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం 35000 కోట్ల రూపాయలతో రెండు ప్రధాన పథకాలు ప్రవేశ పెట్టారని, వ్యవసాయ,పశుసంవర్ధక, మత్స్య ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 5450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టును ప్రారంభించి,జాతికి అంకితం చేశారని,అదేవిధంగా 815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టును ప్రారంభించారని సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ చోడిశెట్టి వీరభద్రరావు,రైతులు వి.ఆర్ఓ నరహరశెట్టి సత్తిబాబు,రెవిన్యూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి ముఖ్య నాయకులు,బూత్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం





**- ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి**

చౌటుప్పల్,అక్టోబర్11(నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపల్ ముఖ్య నాయకుల మరియు బూత్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం శనివారం హొటల్ హైవే9 లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్:నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ..త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి ఏ పార్టీతో,ఎలాంటి పొత్తులు లేకుండా చౌటుప్పల్ అన్ని వార్డులలో ఎంపీటీసీ, సర్పంచులకు గాను మరియు కౌన్సిలర్లకు గాను ఒంటరిగా పోటీ చేస్తుందని తెలిపారు.అదేవిధంగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.స్థానిక మునుగోడు రాజగోపాల్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశిస్తూ ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో నీ వాటా,నీ బంధువుల వాటా లేకుంటే రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లి గెలవాలని డిమాండ్ చేశారు.మోదీ సుస్థిర పాలనకు స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి జనం పట్టం కట్టడానికి రెడీగా ఉన్నారని అన్నారు.అదేవిధంగా స్థానిక సంస్థల విషయంలో హైకోర్టు స్టే విధించడంలో బిజెపిపై దుమ్మెత్తి పోస్తున్న కాంగ్రెస్ శ్రేణులు తీరు మార్చుకోవాలని అన్నారు.ఈ కార్ రేసులో కేటీఆర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు.రమణగోని శంకర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక గూటి పక్షులే. కావున వారిని అరెస్టు చేయడం లేదు.పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన మాట్లాడుతూ... కవితక్క రాజీనామాను ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పుకోవడం లేదని అన్నారు.స్పీకర్ ఫార్మేట్ లో ఇయ్యలేదా అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణగోని దీపిక,జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి ఆలే చిరంజీవి జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,మున్సిపల్ మాజీ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్,కడవేరు పాండు,మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్,సీనియర్ నాయకులు చికూరి ప్రభాకర్ తోర్పునూరి నరసింహ,చీకూరి వెంకటేశం,పర్నే శ్రీనివాస్ రెడ్డి,బండారు మహేందర్ రెడ్డి,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి,ఊదరి రంగయ్య, ఉష్కాగుల నాగరాజు,వరగంటి భాను ప్రకాష్,బడుగు ధనుంజయ, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండబోయిన వేణు,వంగాల రమాకాంత్,ప్రధాన కార్యదర్శులు తోకల సాయికుమార్,బుద్ద సురేష్, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు బి.రాజశేఖర్ గౌడ్,మలిగే రవి,బూత్ అధ్యక్షులు ఇ.దామోదర్ రెడ్డి,సిలువేరు సురేష్,కద్దాల శ్రీనివాస్,పాశం భరత్,కానుగు శేఖర్,దండం సత్తిరెడ్డి,గుండెబోయిన నరేష్,గజం ఆనంద్, చింతకింది సంపత్,మార్గం స్వామి,సూర్నీల హరికృష్ణ,కార్యకర్తలు అనంతరెడ్డి,దుర్గయ్య,పి. భాస్కర్,గణేష్,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**- సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ పై మంత్రి సుభాష్ ఇంటింటా ప్రచారం**



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 11.. నిజం చెపుతాం న్యూస్..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ పై ఇంటింటా ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను వివరించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. జిఎస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 19 వరకు జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. జీఎస్టీ 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల మేర ఆదా అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, టేకుమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, కామేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, గోవిందు బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# కందులపాలెం గ్రామైక్య సంఘంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావటం హర్షణీయం -వాసంశెట్టి సత్యం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..అక్టోబర్ 11..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం మండలం కందుల పాలెం గ్రామైక్య సంఘానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఏ పిఎమ్ఎస్ శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు అవ్వారి మంగాదేవి, వి ఓ ఏ ఎం నాగలక్ష్మి, గ్రామ ఐక్య సంఘం సభ్యులు కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యంను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డు గెలుచుకున్న కందుల పాలెం గ్రామ ఐక్య సంఘానికి ఇటీవల జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అవార్డు అందజేసారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామ ఐక్య సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపించిన గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగాదేవి, మండల సమైక్య అధ్యక్షురాలు సూర్యకుమారి, సంఘ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోను మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, స్వచ్ఛ -ఆంధ్ర కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ కందుల పాలెం గ్రామ మహిళ నాయకురాలు వయిట్ల గజలక్ష్మి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# నరసింహుడీ సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి





యాదగిరిగుట్ట,అక్టోబర్11(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ దర్శించుకున్నారు. శనివారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రామకృష్ణారెడ్డి, జస్టిస్ కే. సుజన, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ కే. శరత్ తో కలిసి యాదగిరిగుట్ట కొండపైకి చేరుకున్నారు. వారికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఇంచార్జి ఈవో రవి నాయక్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో మూలమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖం మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఈవో రవి నాయక్ స్వామివారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు,డీసీపీ అక్షాంశ్ యాదవ్, ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, ఆలయ ఏఈఓ గజ్వేలి రఘు తదితరులు పాల్గొన్నారు.

# సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 18 మంది ఎంపిక



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..అక్టోబర్ 11 నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విశేష కృషి చేస్తున్నారు. వారం వారం నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని శనివారం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఉద్యోగ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో 18 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హొసూర్ లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు సునీల్, జయంత్ తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 18 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్స్





చౌటుప్పల్,అక్టోబర్11 (నిజం చెపుతాం):చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయంలో శనివారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధన్య వ్యవసాయ పథకం మరియు పప్పు ధాన్యాల స్వాలంబన మిషన్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నఖ్యలం బాబు,శ్రీకాంత్,చప్పిడి సంజీవరెడ్డి మరియు రైతులు,మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చొడ అక్టోబర్ 11,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలకు రూ. 1 కోటి మంజూరు చేయించిన సందర్భంగా శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీసీసీ ఎన్నిక గురించి చర్చ

నేరడిగొండ అక్టోబర్, 11(నిజం చెపుతాం)
ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కోసం ఏఐసీసీ పరిశీలకులు మరియు జిల్లా ఇంచార్జ్ లు కాంగ్రెస్ పెద్దలు జిల్లా కు వస్తున్న నేపథ్యం లో ఎలా ముందుకు వెళ్దాం అధిష్టానం మరియు ఏఐసీసీ పెద్దల దృష్టికి మన జిల్లా రాజకీయ పరిస్థితులు, కార్యకర్తల మనోభావాలని మరియు మున్ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి, భవిష్యత్ ప్రణాళిక గురించి కార్యకర్తల తో ఏలేటి అశ్విన్ రెడ్డి మరియు నరేష్ జాదవ్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గారు, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మాజీ ఇచ్చోడా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగనాథ్ అప్పు,జిల్లా ఎస్ టి సెల్ వైస్ ప్రెసిడెంట్ జాదవ్ వసంత్,గుడిహత్నూర్ మండల్ కన్వీనర్ కరుణాకర్,కుమారి మాజీ ఉపసర్పంచ్ నరేష్ రెడ్డి,సీనియర్



నాయకులు తొడసం దౌలత్ రావ్, సంజీవ్, ఏరెడ్ల చంద్రశేఖర్, రామ్ లక్ష్మణ్ గౌడ్ సునీల్ జాదవ్,కిషన్ పటేల్, సతీష్,మరియు బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# విత్తనాలు పంపిణీ చేసిన చైర్మన్

పాలమూరు అక్టోబర్ 11 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన పలువురు రైతులకు ఉచిత పల్లీ విత్తనాలను పంపిణీ చేశారు మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం సాయంగా ఉ ఒదన్నారు. రైతులకు అండగా ఉంటూ వారికి అందుబాటులో విత్తనాలు ఉంచి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు . వాణిజ్య పంటలు పండించేందుకు రైతులు ఆసక్తి చూపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు




బాలయ్య సుధాకర్ రెడ్డి, మాధవరెడ్డి గోవింద్ యాదవ్, రఘునాయక్ క్రైసర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

జడ్చర్ల అక్టోబర్ 11 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన లక్నమోని సత్యనారాయణాలి నిన్న రాత్రి మరణించారు మృతుని కుటుంబ సభ్యులను ఛైర్పర్సన్ కోనేటి పుష్పలత పరామర్శించి సానుభూతి తెలియజేస్తూ శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారిలి ఆదేశం మేరకు అంత్యక్రియల కోసం 5000 రూపాయలులి ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.



# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి బానోత్ తిరుపతి నాయక్

రామగుండం అక్టోబర్ 11, (నిజం న్యూస్)
అంతర్గాం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బానోత్ తిరుపతి నాయక్,బి ఆర్ ఎస్ పార్టీ ను వీడి,కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారి కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తన చేతుల మీదుగా,కాంగ్రెస్ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించి, శు భాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఇది మండల రాజకీయాల్లో..కీలక పరిణామంగా భావించబడుతోంది. కాంగ్రెస్ పార్టీ బలపడుతోందన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి.
ఈ కార్యక్రమంలో
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిటి బాలరాజు,
పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్,
మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి,పర్శవేణి శ్రీనివాస్,మనోహర్ రెడ్డి,అంతర్గం టి టి ఎస్ మాజీ సర్పంచ్ నూక రాజు,గీత శంకర్ రెడ్డి,సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ గోలివాడ,అంతర్గం కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా.
ఈ సంఘటన అనంతరం తిరుపతి నాయక్ మీడియాతో మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు ఉ పముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వంలో.. రామగుండం అభివృద్ధి ప్రదాత,నాయకులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ప్రతి గ్రామంలో,ప్రతి



గల్లీలో అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.
24 గంటలు రామగుండం అభివృద్ధి కోసం తిరుగుతూ..గల్లి,గల్లిలో ప్రతి గ్రామ గ్రామంలో..అభివృద్ధి పనులు చేసుకుంటూ, ముందుకు వెళ్తున్న, ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్.ప్రజా సమస్యల పట్ల ప్రాధాన్యత నిచ్చే పార్టీగా,కాంగ్రెస్ ఉందని,అభివృద్ధి పథంలో ముందు నడుస్తున్న నాయకత్వం ఉన్న పార్టీకి తాను మద్దతు తెలుపుతున్నాను అని పేర్కొన్నారు.
ప్రాంతీయ రాజకీయాల్లో ఇది ఒక ముఖ్యమైన మలుపుగా.. భావించబడుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఇది కొత్త ఊపును ఇచ్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో.. సింగరేణి పెవిలియన్ ప్రారంభం






రామగుండం అక్టోబర్ 11, (నిజం న్యూస్)సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్ప్రారంభించిన సీఎండీ ఎన్.బలరామ్,బిర్లా సైన్స్ సెంటర్ ఛైర్ పర్సన్ శ్రీమతి నిర్మల బిర్లాసింగరేణి భవన్,అక్టోబరు 11, 2025సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు,డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందు పరుస్తూ,బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,జి.పి. బిర్లా పురావస్తు,ఖగోళ మరియు వైజ్ఞానిక సంస్థ ఛైర్పర్సన్ శ్రీమతి నిర్మల బిర్లా ప్రారంభించారు.నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్టు గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు,దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని,చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు,విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహద పడుతున్నాయి.ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను,ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు,దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని,ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో,జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా,అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా,వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా.. బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుంజయ రెడ్డి మాట్లాడుతూ,ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి,తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్టించామనీ, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా.. లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉ పనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి.సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా,మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# ఆసక్తిగల కాంట్రాక్టర్ల దగ్గర నుండి,దరఖాస్తుల స్వీకరణ

- గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం




రామగుండం అక్టోబర్ 11,(నిజం న్యూస్)
గోదావరిఖని డిపో మేనేజర్ ఆదేశాల మేరకు,పెద్దపల్లి పట్టణంలో..ఏర్పాటు చేయబోయే ఆర్టీసీ డిపో ప్రదేశంలో..ఉన్న చెట్లు డిపో నిర్మాణ కార్యక్రమానికి ఆటంకంగా ఉన్నందున, వాటిని పర్యావరణ నియమావళి ప్రకారము నరికి వేయడం మరియు తరలించడం గూర్చి..ఆసక్తి గల కాంట్రాక్టర్ల దగ్గర నుండి,వివరములతో కూడిన దరఖాస్తు స్వీకరణ.
చెట్ల వివరములు
టేకు చెట్లు-8,రావి చెట్టు-1, వేప చెట్లు-45,కానుగు చెట్లు-2,సువాబులు చెట్లు-7,సపోటా చెట్లు-2, అల్లనేరేడు చెట్లు-3,కొబ్బరి చెట్లు-3,జామ చెట్లు-2, నిమ్మ చెట్లు-1,చింత చెట్టు-1,అశోక చెట్లు-70, తుమ్మ చెట్లు -2
పైన తెలిపిన చెట్ల యొక్క ధర నిర్ణయిస్తూ..టెండర్ల దరఖాస్తు స్వీకరించు చివరి తేదీ:16 అక్టోబర్ 2025 లోపు,స్టేషన్ మేనేజర్ పెద్దపల్లి లేదా డిపో మేనేజర్ గోదావరిఖని కార్యాలయంలో.. సమర్పించగలరు.
వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్,
9959225922.
9063401873.

# కిష్టారం గ్రామంలో దుర్ఘటన -కాలువల్లో పడి దంపతుల మృతి కుటుంబాలకు పగడ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల అక్టోబర్ 11 (నిజం చెపుతాం)
మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసాకిష్టారం గ్రామం అంబతాపూర్ వార్డుకు చెందిన నివాసులు బాలయ్య, రాములమ్మ దంపతులు వృత్తిరీత్యా పనుల నిమిత్తం తరచుగా కిష్టారం గ్రామానికి వెళ్ళి వస్తుండగా, గురువారం సాయంత్రం భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువల్లో పడి దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ విషాదకర ఘటన గురించి తెలుసుకున్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు కిష్టారం (అంబతాపూర్) గ్రామానికి వెళ్లి మృతదేహాలను సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని,



తొందరలోనే కిష్టారం గ్రామానికి బీటీ రోడ్ మంజూరయ్యేలా చర్యలు చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం మా పోరాటం ఆగదు

**-బీజేపీ ఎత్తుగడలను అధిగమిస్తాం.**
**-యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ తమ్మిశెట్టి వెంకటపతి.**



బయ్యారం:అక్టోబర్.11.(నిజం చెపుతాం)బీసీల రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని,అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న బీజేపీ ఎత్తుగడలను అధిగమించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లి ఘన విజయం సాధిస్తామని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడానికి ప్రధాన అడ్డంకి బీజేపీ పార్టీ అని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు రాజ్యాంగ సవరణ అవసరం,కానీ బీజేపీ పార్టీ అందుకు సహకరించదు.రాష్ట్ర గవర్నర్ కూడా ఇప్పటివరకు బిల్ ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టారు.జీవో నెంబర్ 9 పై వంగ గోపాల్ రెడ్డి లాంటి బిసి రిజర్వేషన్ వ్యతిరేకులు హైకోర్టులో పిటిషన్ వెయ్యగా,సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు అక్టోబర్ 9న జీవో నెంబర్ 9 పై స్టే ఇచ్చింది.ఈతీర్పులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి 4 వారాల్లో రిజర్వేషన్స్ పై కౌంటర్ దాఖలు చేయమని ఆదేశించింది.బీసీ రిజర్వేషన్ల సాధనలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డంకిగా మారిందని,గవర్నర్ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పెండింగ్ పెట్టడం దీనిలో భాగమని తమ్మిశెట్టి వెంకటపతి ఆరోపించారు.దీనిపై బీసీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ సాధించి తీరుతామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పదవులకు, సీట్లకు, కొదవలేదు,

**- ఓపికతో ఉండండి,**
**- భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదే.**


గార్ల అక్టోబర్ 11 నిజం న్యూస్: - కాంగ్రెస్ పార్టీలో పదవులకు, సీట్లకు, కొదవలేదు. ఓపికతో ఉండండి, ఐక్యతతో ఉండండి, ప్రజల్లో పని చేయండి, నెహ్రూ ఇందిరాగాంధీ బాటలలో నడవండి భవిష్యత్తు అంతా మనదే అని గార్ల మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు,ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం స్థానిక ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలు, సమయంలో అధికారంలో ఉండి మండలంలో బలంగా ఉన్న మనంకాంగ్రెస్ నాయకులు గానీ, కార్యకర్తలు గాని ఎన్నికల కొరకు అనవసరమైన ప్రకటనలు గాని, పదవులు, సీట్లు, అభ్యర్థిత్వం,ఇచ్చే విషయంలో అనవసరమైన ఆరోపణలు చేసుకోవడం గానీ, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు ఐక్యత కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.సీట్లు పదవులు కావాలని ఉంటే, వ్యక్తిగతంగా గాని పార్టీ నాయకులు, కార్యకర్తల ద్వారా గాని స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భరత్ చంద్రారెడ్డి సంప్రదించి తమ అభిప్రాయాలు విన్నవించుకోవడం లేదా లెటర్ పూర్వకంగా ఇవ్వాలని, కాంగ్రెస్



పార్టీ తరపున విన్నవించుకోవాలని రామారావు తెలిపారు. ఇంకా సొసైటీ, నామినేటెడ్, పోస్టులు ఇతర ఎన్నో అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్తులో కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ నాయకత్వం లో అధికారంలోకి రాబోతున్నము.కాబట్టి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అపోహలకు ఆందోళనకు గురికావద్దని, పార్టీ ఐక్యతకు అభివృద్ధి కొరకు కృషి చేయాలని, చేస్తారని ఆ విధంగా ఉండాలని ఆశిస్తున్నానని రామారావు, తెలిపారు.

# మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారి మాతృమూర్తి కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ ఏకాదశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యేలు..

జడ్చర్ల అక్టోబర్ 11 (నిజం చెపుతాం) తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో కీ.శే.చర్లకోల లక్ష్మమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి , చిట్టెం రామ్ మోహన్ రెడ్డి , రాజేందర్ రెడ్డి , పట్నం నరేందర్ రెడ్డి తదితరులు...



# ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు రేవెళ్లి రాజు అంతిమయాత్రలో పాల్గొన్న రాజకీయ నాయకులు మిత్రబృందము కాలనీవాసులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 11 (నిజం చెపుతాం)ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు రేవెల్లి రాజు అకాల మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము. వారి కుటుంబానికి ధైర్యం, ఆర్థికంగా బలం కలగాలని కోరుకుంటున్నాముఏ వ్యక్తి పుట్టుకతో చెడ్డవాడు కాదు, మంచివాడు కాదు.ప్రతి ఒక్కరూ ఎదగాలని, మంచి జీవితం గడపాలని కోరుకుంటారుఎవరికైనా జీవితంలో ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు వ్యక్తిగత సమస్యలు రావడం సహజమే.కానీ దురదృష్టవశాత్తు ఒక మనిషి సోషల్ మీడియా విమర్శలు అపార్థాలు అవమానాల వల్లతన ప్రాణం తీసుకోవాల్సిన పరిస్థితికి చేరడం మన సమాజం మొత్తానికి ఒక హెచ్చరికతల్లిని దూషించడం, కొట్టడం ఎవరూ సమర్థించరుఅది తప్పే కాని ఆ వ్యక్తి ఆ స్థితికి ఎందుకు వచ్చాడు ఏ పరిస్థితులు అతడిని ఆ విధంగా మార్చాయి అనేదిమనకు తెలియదుఅతను చేసిన తప్పు సోషల్ మీడియా లో రావడం వలన తప్పును సరిదిద్దుకోలేకఒక్క సోషల్ మీడియా పోస్ట్ కూడ ఒకరి జీవితాన్ని బలితీసుకోవడం జరిగింది,మన మాటలకూమన పోస్టులకూ మానవత్వం ఇవ్వండి ఏదైనా రాసే ముందు ఒకసారి కాదురెండు సార్లు ఆలోచించండి.మీరు ద్వేషించే వ్యక్తికి కూడా ఒక కుటుంబం ఉంటుంది.ఆ కుటుంబంలో పిల్లలు ఉంటారు, వారు అభం శుభం తెలియని చిన్నారులు.వారి భవిష్యత్తు కూడా మన మాటలతో మన ప్రవర్తనతో ముడిపడి ఉంటుంది.మనకు రాజకీయాలు ఒక వేదిక ప్రజాసేవ మన ధర్మం. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆలోచన చేయండి, సేవ పేరు తో రాజకీయ ల లో పని చేస్తున్న మనం ఆశయం పేరు తో ఆశలకు లోనై అది కావాలి ఇది కావాలి అని కోపాలు, ద్వేశాలు పెంచుకోవడం ఎవ్వరిని ఎప్పుడు ఎక్కడ తగ్గించాలని రాజకీయం చేస్తూ, అదేదో సాధించామని మానవత్వం మరచిపోయి సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత పోస్టు పెట్టడం, గౌరవం ఇవ్వకున్నా ఫర్వ లేదు కాని ఇటువంటి ఇబ్బంది ఎవ్వరికి జరుగకుండా మనమందరం ఉండాలని, రాజు వీడియో చుసిన ప్రపంచంలో తల్లిని ఎవరు కొట్టారు నేను తప్పు చేశానని ఒప్పుకొని వీడియో వైరల్ అయినంత వల్లే తలెత్తుకొని తిరగలేదని పరువు కోసం బ్రతికే మనిషిని అని తనకు తాను సెల్ఫీ వీడియో పెట్టుకుని చెడిపోవడం చాలా బాధాకరమని పలువురు నాయకులు అన్నారు రేవెల్లి రాజు నివాసము నుండి బీరప్ప గడ్డ లోని కురుమ సంఘం స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాజీ మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు హరీష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఉప్పల్ సీనియర్ బిజెపి నాయకులు బొంగు రమేష్ గౌడ్ రావుల బాలకృష్ణ గౌడ్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి కొల్లు బాల్రాజ్ గోనె శ్రీకాంత్ రామంతపూర్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మారినేని ఫణీంద్ర జనరల్ సెక్రెటరీ తీగ విట్టల్ రావు ముదిరాజ్ డివిజన్ కమిటీ రేవల్లి రాజు సన్నిహితులు స్నేహితులు అభిమానులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర రేవెల్లి రాజు కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు

# చిల్కానగర్ మోడల్ వైకుంఠధామాన్ని అతి త్వరలో అందుబాటులోకి తెస్తాం

**- ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైకుంఠధామాన్ని డిసెంబర్ చివరి కల పూర్తి చేస్తాం**
**- కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11(నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మోడల్ వైకుంఠధామం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక తో మాట్లాడుతూ కాంట్రాక్టర్ తో పనులను త్వరత గతిన పూర్తి చేయించాలని, బర్నింగ్ ప్లాట్ ఫామ్, బాత్రూమ్స్ , దింపుడు గళం, పూజా మందిరం శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైకుంఠధామానికి ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అదేవిధంగా వైకుంఠ దామం చుట్టుపక్కల బాగా



పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్,మాస శేఖర్,చేర్యాల శ్రీనివాస్ శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.

# సాయినాథుని సన్నిధిలో కార్పొరేటర్ శాంతి శేఖర్ జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 11( నిజం చెపుతాం ) నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పుట్టినరోజును షిరిడి సాయినాధుని సన్నిధిలో కుటుంబంతో నిరాడంబరంగా జరుపుకున్నారు సుమారు 10 సంవత్సరాలు నాచారం డివిజన్ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు సాయినాధునికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది నాచారం డివిజన్ ప్రజలంతా ఎల్లకాలం సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చిటిపోలు శ్రీనివాస్ డాక్టర్ సరితా శ్రీనివాస్ సాయి దేవ్ సాహితీ చిటిపోలు అనికేత్ నారాయణ పాల్గొన్నారు



# డాక్టరేట్ అందుకున్న సామాజిక సేవా కర్త ఓం ప్రకాష్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి అక్టోబర్ 11(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మారుమూల ప్రాంతం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి తన సేవా కార్యక్రమాలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా ఆయన చేస్తున్న సమాజిక సేవలు అనగా బ్లడ్ డొనేషన్ కర్యక్రమం మరియు మానవ హక్కులను కాపాడడం ఇంకో ఎన్నో సేవ




కార్యక్రమాలను గుర్తించి, ఈ అవార్డు కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్,తెలంగాణ రాష్ట్రం నుండి నా పేరు ను నామినేట్ చేసి పంపించిన సంస్థ తెలంగాణ స్టేట్ చైర్మన్ నవోదయ సిద్దు సార్ గారికి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ డా. డిగ్గే బాబు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# పీఎం దాన్ - ధాన్య కృషి యోజన మరియు మిషన్ ఆత్మ నిర్భర్త కార్యక్రమం

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 11 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం వ్యవసాయ విస్తీర్ణ అధికారి ముస్తఫా మాట్లాడుతూ ఈరోజు సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల పరస్పర చర్చే కార్యక్రమం ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా కృషి యోజన మరియు ఆత్మ నిర్భర్త కార్యక్రమం గౌరవనీయులు ప్రధాన మంత్రి గారి చేతుల మీదుగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభించిన బడుతున్నాయి ఈ కార్యక్రమంలో అదనంగా ఈ వ్యవసాయం మౌలిక వసతులు పశు సంర్ధక మత్స్య మరియు ఆహార ప్రాసీసింగ్ రంగాలలో 1100 పైగా ప్రాజెక్టుల ప్రారంభం మరియు శంకుస్థాపన జరుగుతున్నాయి ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు రైతు మిత్రులతో నేరుగా చర్చించి నిల్వ పంటల్లో పురుగులు మరియు వ్యాధులు నివారణ ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలు వ్యవసాయ రంగంలో కొత్త జిఎస్టి లాభాలు వంటి ముఖ్య విషయాలపై అవగాహన కల్పిస్తారు కావున అత్యధికంగా పాల్గొని రైతులు ఈ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని ఈ వ్యవసాయంలో కొత్త పద్ధతుల ద్వారా వ్యవసాయని మరింత అభివృద్ధి చేయాలని కోరినారు

# పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష

అక్టోబర్ 11 నిజం చెప్పుతాం సూర్యాపేట కేసుల దర్యాప్తులో నైపుణ్యం ప్రణాళికతో ముందుకు.- ప్రజల మద్దతుతో ఆధునిక పోలీసింగ్. ఎవరైనా వ్యక్తులు ప్రజలను ఇబ్బందులు పెట్టిన, దౌర్జన్యాలకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవు.దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీసు సిబ్బంది సంక్షేమం, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం, రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై నిఘా, సాంకేతిక సద్వినియోగం, పోలీసు లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై ఈరోజు డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సమీక్ష నిర్వహించారు. ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసులను నిర్వహించగలం అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందించడానికి కృతజ్ఞత ఉన్నది అని, దీనిలో భాగంగానే రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునికమైన సాంకేతికని కలిగి ఉన్నది అని ఎస్పీ తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్స్పెక్టర్లు, డిఎస్పీలు నిశిత పర్యవేక్షణ చేస్తేనే ఆధునిక పోలీసింగ్ విజయవంతంగా ముందుకు వెళుతుందని సాంకేతికమైన సేవలను విస్తృతపరచవచ్చు అని తెలిపారు. ఇందుకోసం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యం, పోలీస్ స్టేషన్లో కిందిస్థాయి సిబ్బంది నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సంక్షేమం చూస్తూనే విధులు నిర్వహణలో పటిష్టంగా పనిచేసేలా కృషి చేయాలని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల రక్షణలో భద్రతలో బాధ్యతగా ఉ




ండాలని ప్రతి ఫిర్యాదుదారునికి నమ్మకం కలిగించేలా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ప్రజలను ఎవరైనా వ్యక్తులు దౌర్జన్యంతో బెదిరింపులకు గురిచేసిన ఇబ్బందులు కలిగించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు, రౌడీ షీటర్స్ ట్రబుల్ మందసపై జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టనిగా ఉంచామని వారి యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు డిజిటల్ జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం సాధించాలని ప్రతి కేసును త్వరితగతిన చేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు మరియు ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది ఉన్నారు

# ఘనంగా వేపల సింగారం గ్రామంలో అయ్యప్ప పడిపూజ

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు రామాలయం ఆవరణం లో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం దండాల వీరారెడ్డి గురు స్వామి సోమవరపు వెంకట బ్రహ్మచారి గురు స్వామి సీనియర్ గురుస్వామి చక్కర్ రాంబాబు రెడ్డి మార్కాపురం సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం నిర్వహించిన వారు సీనియర్ స్వామి గుగులోతు శంకర్ నాయక్ బుజ్జి దంపతులు మరియు కిరణ్ స్వాతి దంపతులు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు కొండల గురుస్వామి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో పాటలు అయ్యప్ప స్వాములను మంత్రముగ్ధులుగా చేసినారు ఇట్టి కార్యక్రమంలో స్వామిజికి పంచామృతములు పుష్పలంకరణ పూలదండలతో పడి పూజ ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ స్వాములు చక్కెర వీరారెడ్డి స్వామి



గుమ్మిత నర్సిరెడ్డి స్వామి శీలం కృష్ణారెడ్డి స్వామి పాల బిందెల రవి స్వామి జానపాటి అచ్చయ్య స్వామి పల్లె వసంత రెడ్డి స్వామి చడపంగు వెంకటేశ్వర్ల స్వామి మూలగంటి సుధాకర్ రెడ్డి స్వామి రామ్మూర్తి స్వామి మణికంఠ స్వాములు గురుస్వాములు అయ్యప్ప భక్తులు ప్రజల అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కనకమ్మ కోదాడ హాస్పిటల్ లో గర్భసంచి ఆపరేషన్ కి ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలని డి ఎస్ ఆర్ ట్రస్ట్ ను సంప్రదించగా ట్రస్ట్ చైర్మన్ వెంటనే స్పందించి కస్తాల రామకృష్ణ కి ఫోన్ చేసి విషయం చెప్పటంతోలికస్తాల రామకృష్ణ కోదాడ బ్లడ్ బ్యాంక్ వద్దకు వెళ్లి 4 వ సారి



రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ రక్తం అవసరం వున్నా ప్రతి ఒక్కరికి డిఎస్ఆర్ ట్రస్ట్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుంది అని తెలుపుతూప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ అన్నారు. డిఎస్ఆర్ ట్రస్ట్ తరఫున కస్తాల రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమములో తదితరులు పాల్గొన్నారు

# నిరక్షరాస్యులను మోసం చేసిన రియల్ వ్యాపారి

**- 2 కోట్లకు కుచ్చు టోపీ**

కోదాడ,అక్టోబర్ 11 ( నిజం చెపుతాం) నిరక్షరాస్యతను అడ్డుపెట్టుకుని బాధితులకు ఇవ్వాల్సిన 2కోట్ల రూపాయలను ఇవ్వకుండా ఐదు సంవత్సరాలుగా మోసం చేస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు శనివారం రియల్ వ్యాపారి డాలర్ వెంచర్ ఎదుట వినూత్నంగా నిరసనకు దిగారు. బాధితుడు కుర్రి గోపయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన రియల్ వ్యాపారి వెంకటప్పయ్యకు గత ఐదేళ్ల క్రితం శ్రీరంగాపురం వద్ద గల 4.12 ఎకరాల భూమిని ఏడు కోట్లకు అమ్మేందుకు సిద్ధమయ్యారు. బాధితులకు ఐదు కోట్లు ముట్టజెప్పి మరో రెండు కోట్లు రిజిస్ట్రేషన్ పూర్తినయ్యాక ఇస్తానని నమ్మబలికారు. బాధితుల నిరక్షరాస్యతను అడ్డుపెట్టుకుని తప్పుడు సంతకాలతో రియల్ వ్యాపారి అధికారులను మేనేజ్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు బాధితుడు వాపోయారు. తమకు రావాల్సిన



2కోట్ల రూపాయలను ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. రావాల్సిన 2కోట్ల రూపాయలు ఇవ్వకపోవడంతో అమ్మిన భూమి ఎదుట జేసీబీ సహాయంతో పెద్ద గుంత ఏర్పాటు చేసి బాధితులు నిరసనకు దిగారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడు దురదృష్టకరం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 11 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బుర్ర గడ్డ గ్రామం బీసీ సంఘం అధ్యక్షులు యరగాని గురుస్వామి అధ్యక్షా జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ పై కోర్టు స్టే విధించడం దురదృష్టకరమని ఇటువంటి పరిస్థితుల్లో నే బీసీలంతా ఏకతాటిపై నిలిచి తమ సత్తా చాటాలని జాతీయ బీసీ సంఘం పిలుపుమేరకు మన బూరుగడ్డ గ్రామంలో జాతీయ సంఘం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా గురుస్వామి బీసీ సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టు విధించిన స్టే పై ఆయన స్పందన బట్టి చూస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఆలోచన లేదని వారు అన్నారు అందువలన జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యాచరణలు ఉంటుందని నాలుగు వారాలు కోర్టు స్టే విధించడం దురదృష్టకరమన్నారు అన్ని



పార్టీలు ఇటువంటి సమయంలో బీసీలకు మద్దతుగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆకులు గోపి బత్తిని వెంకటేష్ కోల హరీష్ ఆళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# టీవీ లైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ్‌రాధిక అరుణ్ కుమార్

హుజూర్ నగర్ అక్టోబర్ 11 నిజం చెపుతాం న్యూస్ భారతరత్న కీ. శే. జయ ప్రకాష్ నారాయణ మరియు కీ. శే. నానాజీ దేశముఖ్ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం పీఎంధన్ ధాన్యం కృషి యోజన మరియు దళ్హాన్ (పప్పు) ఉత్పత్తులు ఆత్మ నిర్మన్ మిషన్ యొక్క శుభరాంభం లో భాగంగా రైతు సోదరి సోదరులకు నరేంద్ర మోడీ, భారత ప్రధాన మంత్రి ద్వారా రైతు సోదరి సోదరులకు జీఎస్టీతొలగింపు ఉత్సాహంలో భాగంగా రూ. 42,000 కోట్ల రూపాయలు వ్యవసాయ ప్రయోజన లబ్ది మరియు 1100 పైగా పథకాలు పశుగణములు అభివృద్ధి, సంరక్షణ, చేపల పెంపకం వంటి వాటిపై ఈ రోజు దేశవ్యాప్తంగా టీవీప్రసార మధ్యామల ద్వారా పూస, న్యూ ఢిల్లీ నందు ప్రారంభించిన కార్యక్రమమును వ్యవసాయ మార్కెట్ కమిటీ, హుజుర్ నగర్ నందు అంతర్జాలం ద్వారా టీవీలైవ్ ప్రసారమును శ దేశముఖ్ రాధిక అరుణ్ కుమార్, ఛైర్పర్సన్ ఏర్పాటు చేసినందున ఇట్టి లైవ్



కార్యక్రమం లో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు దేశముఖ్ అరుణ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ సంతోష్ కుమార్ ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎం ఏ గని సూపర్వైజరు.నవీన్ కుమార్ డిఇఓ యం.సుధాకర్, రైతు సోదరి, సోదరులు మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం అట్టడుగు వర్గాలు

**- యల్కా సోమయ్య గౌడ్**

హుజూర్నగర్, అక్టోబర్ 11 నిజం చెపుతాం న్యూస్తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం రాష్ట్ర అట్టడుగు వర్గాల మనోభావాలను దెబ్బతీసే చర్య అని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ తెలిపారు. శనివారం హుజూర్నగర్‌లోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో సుమారు 62 శాతం బీసీలు ఉన్నప్పటికీ వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ శాతంలో ఉన్న ఓసీ వర్గాలకు మద్దతుగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ పార్టీలకు బీసీలు, బలహీన వర్గాలు గుణపాఠం చెబుతారని అన్నారు. అనంతరం మార్బుల్ వర్కర్స్ యూనియన్ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




అధ్యక్షుడు గుండు వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల వీరబాబు ప్రధాన కార్యదర్శి ధారా శ్యామ్ కోశాధికారిగా కత్తి అంజయ్య ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు, మహిళా కన్వీనర్ ములకలపల్లి పద్మ, దొంతగాని లింగయ్య, కొండ ఎల్లయ్య, గుండెపంగు సతీష్, బాల సైదులు, వెంకన్న, నాగరాజు ఖలీల్, సైదులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

**- సీఐ వేణుగోపాల్ రావు...**

మాడ్గుల అక్టోబర్ 11(నిజం చెచెపుతాం): మండల పరిధిలోని అవురుపల్లి గ్రామంలో పోలీస్ సిబ్బంది శనివారం ఉదయం అందజా 3 గంటల సమయంలో గస్తీ నిర్వహిస్తుండగా అవురు పల్లి నుండి నల్ల వారి పల్లి వెళ్ళు దారిలో ఒక ఇసుక ట్రాక్టర్ అనుమానాస్పదంగా కనిపించడంతో అట్టి ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేయగా అట్టి ట్రాక్టర్ ట్రాలీ నందు ఇసుక నింపబడి ఉంది.అట్టి ట్రాక్టర్ డ్రైవర్ ను ఇసుక అనుమతుల గురించి అడగగా ఆ డ్రైవర్ తన వద్ద ఎటువంటి అనుమతులు లేవని అక్రమంగా తరలిస్తున్నట్లు చెప్పాడు. ట్రాక్టర్ నెంబర్ ను పరిశీలించగా ఇంజన్ నెంబర్ టీఎస్ 31 టీఏ 4526 గా ఉన్నది,ట్రాలి నెంబర్ టీఎస్ 31 టి ఏ 4527 గా ఉన్నది అట్టి ట్రాక్టర్ డ్రైవర్ యొక్క వివరాలు తెలుసుకొనగా అతని పేరు పబ్బతి



మల్లేష్, తండ్రి: కృష్ణయ్య, వయసు 35 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నివాసం నల్లవారి పల్లి గ్రామం, అని తెలిపినాడు.ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు.

# “మన బస్తీ బాట” సమీక్షలో మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలనీ (106వ డివిజన్)లో “మన బస్తీ బాట” కార్యాచరణలో పాల్గొని ప్రజల సమస్యలను వీధీ–వీధీగా ప్రత్యక్షంగా స్వీకరించారు. స్థానికులతో నిర్వహించిన ఫీల్డ్–ఇన్స్పెక్షన్‌లో ప్రధానంగా ప్రజలు ఈ క్రింది సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు : 1. మంజీర నీటి సమస్యలు : దీర్ఘకాలంగా నీటి సరఫరా వరుసగా రాకపోవటం, అందుతున్న నీటిలో మలినత ఉండటం మరియు నీటి ఒత్తిడి (ప్రెషర్) చాలా తక్కువగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

2. డ్రెయినేజ్ వ్యవస్థ ఘోరం : కాలనీలో డ్రెయినేజ్ పైపులు విరుగు మరియు విచ్ఛిన్నస్థితిలో ఉన్నాయి. మలిన జలాలు రోడ్డు మీద నిరంతరం నిలిచివుండటం ఆరోగ్యహానికర పరిస్థితులను సృష్టిస్తోంది.

3. దుర్గమ్మ గుడి పరిధి : దుర్గమ్మ గుడి సమీపంలో సరైన డ్రెయినేజ్ లైన్ లేకపోవడంతో మలిన జలాలు నివాసాలలోకి చేరుతున్నాయిబీ ఇది అత్యవసర పరిష్కారాన్ని కోరుతోంది.

4. రోడ్డు సమస్యలు : అనేక ప్రాంతాల్లో రహదారి లేదు లేదా సరిగా లేకపోవటం వలన సంచార అసౌకర్యాలు ఏర్పడుతున్నాయి.

5. వీధి లైటింగ్ / ఎలక్ట్రికల్ పోల్స్ : 34 బ్లాక్ (చర్చి పరిధి) ప్రాంతంలో వీధి లైటింగ్ లేదుబీ స్తంబాలు తక్కువ ఎత్తులో ఉ ఒడటంతో రాత్రి సమయంలో అనేక రక్షణ సంబంధింత సమస్యలు ఉంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొత్త ఎలక్ట్రిక్ పోల్స్ అవసరమని ప్రజలు తెలిపారు.

6. పారిశుధ్య / చెత్త నిర్వహణ : క్లస్టర్–స్థాయి చెత్త సేకరణ/నిర్వహణలో లోటు ఉండడం వలన కాలనీ రహిత పరిసరాల్లో అస్వచ్ఛత మరియు ఆరోగ్య సంక్షోభం సంభవించే ప్రమాదం ఉంది. “నువ్వు ఇబ్బంది పడుతున్నప్పుడు నాయకుడు సన్నిహితంగా ఉండాలి అని మాకు నమ్మకం. ప్రజల సంక్షేమానికి





సంబంధించిన ప్రతి సమస్యను ప్రత్యక్షంగా వినడం ద్వారానే సరైన పరిష్కారాలకు దారి ఉంటుంది. నేను తక్షణమే సంబంధిత జలసరఫరా, పారిశుద్ధ్య, రోడ్డు మరియు విద్యుత్ శాఖల ఉన్నత అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించి, అవసరమైన ఆర్భాట చర్యలు తీసుకోవాలని కోరుతాను. సిసి–రోడ్ పనులు, డ్రెయినేజ్ రీపేర్, నీటి సరఫరా బలోపేతం మరియు వీధి లైటింగ్ అమరికలను ప్రాధానంగా చేయించడానికి అవసరమైన ఒత్తిడి చేయబోతున్నాను.” ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, వెంకటాచారి, గడ్డం శ్రినివాస్, సోమనాథ్, నవీన్ గౌడ్, కొండకల్ శ్రినివాస్, కృష్ణ, ఆర్.జమ్మయ్య, శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్, రాంబాబు, రాజు గౌడ్, శంకర్, అనిల్ యాదవ్, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, అశోక్, నర్సింహా, శ్రీకాంత్ రెడ్డి, ఇల్లు మల్లేష్, పద్మ, అనిత, వెంకట్ యాదవ్, నాగమణి, గుంజ నాగమణి, లక్ష్మి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రవి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పని చేయనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ కన్స్యూమర్ కమిటీ నూతన కార్యవర్గం నియామకం..

సోమాజిగూడ, అక్టోబర్ 11(నిజం చెప్తాం): వినియోగ దారులకు జరుగుతున్న అన్యాయాలను, మోసాలపై,సమాజంలో జరిగే అన్యాయాలను ప్రశ్నించే విధంగా, ప్రజలందరికి తెలిసేలా చేయడం కోసం కమిటీ చట్ట పరంగా పోరాటం చేస్తుందని తెలంగాణ కన్స్యూమర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు.త్వరలో జిల్లా స్థాయి కమిటీ లను




ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.నియామక పత్రాలు అందుకున్న వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కార్తీక్ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా ఈశ్వర్, విష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలో జాపకం ఎందుకు అధికారులు ప్రజలకు సేవ చేసేందుకు అలసత్వం వహిస్తున్నారు.

**- పనులు కావాలంటే కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే.**

**భూమి నాఖల్లు కావాలన్నా అదే తంతు...**

కేశంపేట అక్టోబర్ 11(నిజం చెపుతాం)కేశంపేట రెవెన్యూ కార్యాలయంలో అధికారుల అలసత్వం వల్ల ప్రజలు కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు చేయాల్సి వస్తుందని బిజెపి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. కార్యాలయంలో కులం, స్థానికము మరియు ఆదాయ ధృవ పత్రం కోసం కార్యాలయం చుట్టూ పనులు వదులుకొని ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసిన నిన్నటి కాలం లోపల అందించాల్సి ఉంటుందని అన్నారు. కానీ కార్యాలయంలో కొంత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు నిత్యం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అలాగే భూమి నఖల్లా కోసం కూడా రెవెన్యూ కార్యాలయంలో రోజుల తరబడి



ఎదురుచూశాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. రేషన్ కార్డుల మంజూరు కోసం చేసిన దరఖాస్తులు కూడా నెలలుగా పెండింగ్ లోనే ఉన్నాయని ఆయన అన్నారు. అధికారులు స్పందించి కార్యాలయంలో జరిగే పనుల నిర్లక్ష్యం పైన దృష్టి సారించాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ఫిజికల్ సైన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సరేళ్ళ బాబులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 11..నిజం చెపుతాం న్యూస్... ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన సరేళ్ళ బాబులు ఎంపికయ్యారు. భౌతిక శాస్త్ర బోధనలో తన వినూత్న పద్ధతులతో అనేకమంది విద్యార్థులను ఆకట్టుకుని, విద్యా రంగంలో విశేష సేవలందించిన సరేళ్ళ బాబులు గతంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా బెస్ట్ సర్వీసెస్ అవార్డు కూడా అందుకున్నారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ, అందరి అభిమాన పాత్రుడైన అమలాపురం వాసి సరేళ్ళ బాబులు ఇటీవల విజయవాడలోని యూటీఎఫ్ భవనంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని అంబేద్కర్ కోనసీమ జిల్లా సైన్స్ అధికారి,



ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ ఫారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరజాల వెంకట సుబ్రహ్మణ్యం తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయనను ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బెహరా సత్యనారాయణమూర్తి, ట్రెజరర్ చి. ఎల్. జి. నరసింహారావు, గణేష్, గొల్ల ఇమ్మానియేల్ తదితరులు అభినందించారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**- బీసీ హాస్టల్ ప్రిన్సిపల్ సరిత**

**- ఎయిడ్ సంస్థ మండల ఆర్గనైజర్ నాగుల జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ మణుగూరు: అక్టోబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బీసీ గర్ల్స్ హాస్టల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలదే భవిష్యత్తు ఆకాశపు హద్దుగా ఎదగాలి బీసీ గర్ల్స్ హాస్టల్లో ప్రిన్సిపాల్ కే సరిత మాట్లాడుతూ రాబోయే కాలంలో భవిష్యత్తు మొత్తం ఆడపిల్లలది అని వారికి ఉన్న అపారమైనటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎదగాలని ఆకాంక్షించారు డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక మణుగూరు బిసి వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ హాస్టల్ ప్రిన్సిపల్ సరిత అంతర్జాతీయ బాలికల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 11 నిర్వహించబడుతుంది బాలికలపై



జరుగుతున్నటువంటి ఆచరణ కొరకు అనర్థాలను నివారించి వారి హక్కులు లను కాపాడుతూ ఈ దినోత్సవాన్ని ప్రకటించింది 2012 అక్టోబర్ 11న ఈ బాలికల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎం జె పి టి బి సి హాస్టల్ ప్రిన్సిపాల్ ఎయిడ్ సంస్థ మండల ఆర్గనైజర్ ఎన్ నాగులజ్యోతి డి మౌనిక ఏ టి పి జె జయశ్రీ బి విజయ కుమారి టి సుజాత గవర్నమెంట్ డాక్టర్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలం రాయన్నపేటలో మహిళా దొంగ అరెస్ట్

**- చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు ఎరుకుంటూ ఇంట్లోకి చొరబాటు**

బోనకల్ ఆక్టోబర్ 11 నిజం చెపుతాం బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడిన మహిళను గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. చిత్తు కాగితాలు, పాత ప్లాస్టిక్, పేపర్లు, పాత సామాన్లు వేరుచేసే వాళ్లమని చెప్పి గ్రామాల్లో తిరుగుతూ తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనంగ్రామంలో ఒక ఇంటి తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించిన ఆ మహిళ, ఇత్తడి,రాతిండి సామాన్లను దొంగిలించిందని ,గ్రామస్థుల అప్రమత్తతతో



పట్టుకొని ప్రశ్నించగా, ఆమె దొంగతనం చేసిన విషయం వెలుగుచూసింది. వెంటనే గ్రామస్థులు ఆమెను అదుపులోకి తీసుకొని బోనకల్ పోలీసులకు అప్పగించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 11 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం నుండి ముజ్జుగూడెం వరకు తారు రోడ్డు పనులకు, మరియు పైనంపల్లి గ్రామాల్లో అంతర్గత రోడ్లకు, రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో నేలకొండపల్లి కి చెందిన దగ్గుల నాగామృత ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించడంతో ఆమెను అభినందించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరు భద్రయ్య, మరియు మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 11 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం, పైనంపల్లి గ్రామాల్లో రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్2 ఫలితాల్లో నేలకొండపల్లి కి చెందిన దగ్గుల నాగామృత ఎక్సైజ్ ఎస్సై గా ఉద్యోగం సాధించడంతో ఆమెను అభినందించారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మరియు మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**- బాలికలదే భవిష్యత్తు- ఆకాశమే హద్దుగా ఎదగాలి**

**-కేజీబీవీ ప్రత్యేక అధికారిణి బండారు ఇందిర.**

పాలేరు, న్యూ లక్ష్మీపురం. అక్టోబర్ 11 ( నిజం చెపుతాం న్యూస్)

రాబోయే కాలంలో భవిష్యత్తు మొత్తం ఆడపిల్లలదేనని అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇందిరా అన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక న్యూ లక్ష్మీపురం కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఇందిరా మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించబడుతోందని బాలికలపై జరుగుతున్న హత్యాచారాలను, అనర్ధాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వెల్ట్ మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపబడిందని తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు అయిన విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం లపై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు తమ పాఠశాలలో చేస్తున్నట్లు ఆమె తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి తమ సంస్థ తరఫున నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల వారి సహాయ సహకారాలతో పనిచేస్తున్నామని తెలిపారు.బాలివివాహాలను బాలలపై లైంగిక దాడులను బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి వారికి రక్షణగా అండగా సంస్థ పనిచేస్తుందని తెలిపారు. బాల్యవివాహాలను నిర్వహించే వారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 10982 లేదా పోలీస్ డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మత పెద్దలు సహాయ సహకారాలతో 2030 కల్లా బాలివివాహాలు లేని ఖమ్మం జిల్లాను చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పూజారి నల్లాన్, చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మరియు ఖాజీ అబ్దుల్లా, పాల్గొని బాల్యవివాహాలను ఏ మతం కూడా ప్రోత్సహించదని కావున ఎవరూ బాల్యవివాహాలు





చేసుకోవద్దని తాము కూడా బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ప్రత్యేక అధికారిని ఇందిరాకు మరియు కమిటీ చైర్పర్సన్ కి మత పెద్దల చేతుల మీదుగా శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ సభ్యులు రామదాసు రవిచంద్ర , పూజారి నల్లన్ చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మసీదు కాజీ అబ్దుల్లా, మల్ల లక్ష్మీ, కేజీబీవీ ఉపాధ్యాయునులు విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకతో మండలలో వనరులకు, ప్రాణాలకు హని.



**- మల్లారపు ఉపేందర్**

పాలేరు, ముదిగొండ. అక్టోబర్ 11( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం స్థానిక పోలీస్ స్టేషన్ కి మరియు తహసీల్దారుకి అక్రమ ఇసుక తొలకాలపై ఫిర్యాదు చేసిన మండల జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్.అతి నిర్లక్ష్యంతో అతి వేగంగా గ్రామాలలో ప్రయాణం ఇసుక ట్రాక్టర్లులను చూసి జంకుతున్న గ్రామస్థులు.

మండలలో అడ్డగోలుగా అక్రమంగా ఇసుకను తరిలిస్తే సహించేది లేదు. తరలిస్తే వెంటనే పోలీసు శాఖకు, రెవిన్యూ శాఖకు సమాచారం ఇవ్వగలరు.అక్రమ ఇసుక తోలకాలలో మైనర్లే డ్రైవర్లు. చదువులు పక్కన పెట్టి డ్రైవర్లుగా మారుతున్న వైనం.ప్రభుత్వం అదేశాల మేరకే ఇసుకను తరిలించాలి అధికారుల అదేశాలను పాటించాలి.ముఖ్యంగా ముదిగొండ మండల ప్రజలకు తక్కువ రేటుకు నిత్యం ఇసుకను అందుబాటులో ఉంచాలి.మండల ప్రజలకు ఇసుకకు ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం పద్దతిలో ఇసుకను తొలాలి. ప్రభుత్వ అదేశాలు పాటించకుండా అడ్డగోలుగా అక్రమంగా ఇసుకను తరిలిస్తే సహించేది లేదు. చట్టపరమైన చర్యలు తప్పవు.యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్,

(ఎన్ హెచ్ ఆర్ సి) ముదిగొండ మండల అధ్యక్షులు.

# ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌కు ప్రమోషన్

**- అభినందనలు తెలిపిన సిఐ మురళి మరియు తోటి సహచర సిబ్బంది**

పాలేరు,ముదిగొండ. అక్టోబర్ 11( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎం.డి. అబ్దుల్ కలీక్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఆయనకు వచ్చిన ప్రమోషన్ అనంతరం అదే ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మురళి, ముదిగొండ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రమోషన్ పొందిన ఎండి.అబ్దుల్ కలీక్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సిఐ.మురళి మాట్లాడుతూ, తాను పనిచేసిన స్టేషన్ లోనే తిరిగి ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన ఎండి.అబ్దుల్ కలీక్ ని అభినందిస్తూ ఇంకా భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని



హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. సందర్భంగా ప్రమోషన్ పొందిన ఎండి. అబ్దుల్ కలీక్ మాట్లాడుతూ, ఉన్న స్థలంలో పని చేసే అవకాశం నాకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అబ్దుల్ కలీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సహచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలోని చిన్న దేవాలయాలకు మంచి రోజులు

**- మాజీ జెడ్పిటిసి మందడపు నాగేశ్వరరావు, ఐఎన్టియుసి అధ్యక్షులు ఉసికెల రమేష్.**

పాలేరు, ముదిగొండ. అక్టోబర్ 11( నిజం చెపుతాం న్యూస్ )మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న చిన్న దేవాలయాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంచి రోజులు వచ్చాయని మాజీ జెడ్పిటిసి మందడపు నాగేశ్వరరావు ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికెల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పారిశ్రమకు ప్రాంతంలో ఉన్న శ్రీ పెద్ద గుట్ట భక్త ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప, దీప, నైవేద్యం కింద ఎంపిక చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరపున



ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం చిన్న దేవాలయాల్లో ఆరాధనలతో హిందూ ధర్మ ప్రచారం జరగడంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ధూప, దీప, నైవేద్యం స్కీం వల్ల చిన్న దేవాలయాలకు మంచి రోజులొస్తాయని, అర్చకులకు కూడా ఉపాధి దొరుకుతుంది తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాబోయే రోజుల్లో దేవాలయాలు బాగుపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొమ్ము సుందరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ లు కందిమల్ల వీరబాబు, మల్లెల అజయ్ గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు ఉపేందర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు బురుగు శ్రీను, సేవా దళ్ ప్రధాన కార్యదర్శి కొమ్ము నర్సింహారావు, గ్రామ నాయకులు మల్లెల ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి.



పాలేరు, అక్టోబర్ 11 ( నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి 94వ జన్మదినాన్ని శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిపొంగులేటి పూల బోకే అందజేసి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రశంసించారు. ఆయన దీర్ఘాయుష్మాన్ కావాలని, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణకు గర్వకారణమైన క్షణం: కేటీఆర్

హైదరాబాద్: వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కులో ఉత్పత్తిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్హర్షం వ్యక్తం చేశారు. జూన్ 2023లో, వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో 11 యంగ్‌గోన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసామని తెలిపారు. మొదటి యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించిందని, ప్రపంచ మార్కెట్లకు టీ-షర్టులను ఎగుమతి చేస్తుందని తెలుసుకుని సంతోషంగా ఉందని పేర్కొన్నారు.90శాతం మంది శ్రామిక శక్తి స్థానిక మహిళలే కావడం ఆనందంగా ఉందన్నారు. ఇది సాధికారతకు నిజమైన చిహ్నం అన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభం కావడంతో, వరంగల్ ఒక ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను 'వ్యవసాయం నుండి ఫ్యాషన్' అనే నినాదంలో స్థాపించామని పునరుద్ఘటించారు. భారతదేశంలో అత్యుత్తమ నాణ్యత గల పత్తిని ఉత్పత్తి చేయడం నుండి 1,350 ఎకరాలలో విస్తరించి ఉన్న దేశంలోనే అతిపెద్ద వస్త్ర పార్క్‌ను సృష్టించడం వరకు, తెలంగాణ దేశంలోని మిగిలిన ప్రాంతాలకు కొత్త ప్రమాణాలను నిర్దేశించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్ వంటి చురుకైన పారిశ్రామిక విధానాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సంవత్సరాలుగా ప్రధాన ఎంఎన్సీ పెట్టుబడులను ఆకర్షించిందన్న కేటీఆర్ దీని ఫలితంగా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మరో సర్వే..!

## తెలంగాణ రైజింగ్ విజన్-2047 పేరిట ప్రారంభం.

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరో సర్వేకు శ్రీకారం చుట్టింది. 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం సాధించి వందేండ్లు పూర్తి కానున్నాయి.ఈ నేపథ్యంలో తెలంగాణలో చేపట్టే ఈ సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని,అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సర్వేలో తెలంగాణ అభివృద్ధి కోణం ఎలా ఉండాలన్న దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైంది.ఈ సందర్భంగా మొత్తం 8 అంశాలపై ఈ సర్వే నిర్వహిస్తోంది.ఈనెల 10 నుంచి ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సర్వేలో తెలంగాణ ప్రజల అభిప్రాయాలను ఆన్లైన్ ద్వారా సేకరిస్తారు.తెలంగాణలోని ప్రతి పౌరుని జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ఎజెండాగా ఈ రైజింగ్ కాన్సెప్ట్ ముందుకు తీసుకెళ్లనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.రాష్ట్రంలోని ప్రతి గ్రామం,జిల్లా,పట్టణం, నగరాల్లోని ప్రజల స్వరం, కలలు,ఆలోచనల ఆసరాగా భవిష్యత్ తెలంగాణ కోసం ఈ సర్వే ఉపకరిస్తోంది అని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే 15 రోజులపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సర్వేలో భాగంగా 8 ప్రశ్నలను రూపొందించింది. ప్రతి ప్రశ్నకు కొన్ని సమాధానాలిచ్చి వాటిలో ఎలా వెళితే బాగుంటుందో సూచించాలని కోరింది. https://www. telangana.gov. in/ telanganarisingఅనే వెబ్సైట్లో ఈ సర్వేను పొందుపరిచింది.

### సర్వేలో పేర్కొన్న అంశాలివే..!

### త్రీ ట్రిలియన్ ఎకానమీ...

2047 నాటికి త్రీ ట్రిలియన్ ఎకనామీ సాధించడంలో భాగంగా ఉద్యోగాలకు అవసరమైన రంగాల్లో కోర్సులు, స్టార్టప్లకు ప్రోత్సాహం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక వాతావరణం కల్పనలో భాగంగా విధానాల్లో సంస్కరణల అమలు, యువత నాయకత్వంలో వ్యాపారాలు.

### మీ ఆలోచన మేరకు ఈ విజన్..

వీలున్నంత సమీపంలో మంచి పాఠశాలలు, ఆస్పత్రుల ఏర్పాటు, మీమీ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార అవకాశాల కల్పన, మహిళల రక్షణ, మరిన్ని అవకాశాల కల్పన, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆధునిక సేవలు.

### అభివృద్ధి రంగాలు..

ఐటీ%-%ఏఐ%-%సైబర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్%-%అగ్రిటెక్%-%కోల్డ్ స్టోరేజి, ఫార్మా%-% బయోటెక్%-%ఆరోగ్య ఆవిష్కరణలు,ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ల తయారీ, పర్యాటకం%-%సాంస్కృతిక%-%సినీ%-%సృజనాత్మకత, డ్రోన్స్%-%అంతరిక్ష శాస్త్రం%-%రక్షణ.

### మెరుగైన జీవితం ...

అందరికీ స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత, మెరుగైన పారిశుధ్యం, చివరి మైలు వరకు బస్సు, రైలు మార్గాల అనుసంధానం, రక్షిత, సరసమైన గృహ సదుపాయం.

### ఆరోగ్యం, శ్రేయస్సు...

ప్రతి మండలానికి ఆస్పత్రి, మొబైల్ ఆరోగ్య వాహనం ఏర్పాటు, తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు, మందులు, టెలీమెడిసిన్ లభ్యత, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, వ్యాధి నియంత్రణ, సరసమైన ధరలకు మానసిక ఆరోగ్య కౌన్సెలర్ల లభ్యత, ఆరోగ్య బీమా.

### విద్య, నైపుణ్యాలు..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, వాతావరణ, పారిశ్రామిక రంగాలపై బోధన, ఆధునిక శిక్షణ పరికరాలు, సుశిక్షుతులైన ఉపాధ్యాయులు, కళాశాలలు, ఐటీఐలలో నైపుణ్య ఆధారిత కోర్సులు, ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు సానుకూలత కల్పించడం, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి.

### పాలన-పౌర సేవలు..

అన్ని రకాల ప్రభుత్వ సేవలకు ఒకటే పోర్టల్. ప్రజలకు అందుబాటులో ప్రతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి



TELANGANA RISING 2047

Take Citizen Survey Now

కార్యక్రమాల సమాచారం, తగినన్ని నిధులు, అధికారాలతో స్థానిక సంస్థల బలోపేతం.

### 2047లో తెలంగాణ ఎలా ఉండాలని ఊహించుకుంటున్నారు?...

పైన పేర్కొన్న ఏడు అంశాలపై ప్రజల నుంచి ఆప్షన్లను కోరిన ప్రభుత్వం 8వ అంశానికి సంబంధించి తెలంగాణ ఎలా ఉండాలని ఊహించుకుంటున్నారో తమ ఆలోచనను అక్షర లేదా స్వర రూపంలో ఇవ్వాలని ఈ సర్వేలో కోరింది.

### కేవలం విధాన పత్రం కాదు.. ఉమ్మడి స్వప్నం..

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అనేది కేవలం విధాన పత్రం కాదని, ఇది తెలంగాణ ప్రజలందరి ఉమ్మడి స్వప్నం కావాలని కోరింది. రాష్ట్ర భవిష్యత్ నిర్మాతలు ప్రజలే. ప్రజలందరూ కొంత సమయాన్ని వెచ్చించి ఈ చారిత్రక కసరత్తులో భాగస్వాములై మీ విలువైన అభిప్రాయాలను అందించాలని ప్రభుత్వం కోరింది.



# తెలంగాణ నుంచి మరిన్ని చిత్రాలు రావాలి




కళా శ్రీనివాస్ ఓ కీలక పాత్రలో నటిస్తూ దర్శక నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం 'దక్కన్ సర్కార్'. ఈ సినిమా పోస్టర్‌ను ప్రముఖ నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ.. "దక్కన్ సర్కార్ చిత్ర విజయానికి నావంతు కృషి చేస్తా.తెలంగాణ నుంచి ఇలాంటి మరిన్ని చిత్రాలు రావాలి" అని తెలిపారు. 'ఇది ప్రజల జీవన స్థితిగతుల కథ' అని చిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే, చిత్ర హీరో చాణక్య, మరో లీడ్ యాక్ట్రెస్ మౌనిక, మిగతా చిత్రబృందం, కళాకారులు పాల్గొన్నారు.

## నవ్వుల ఫంకీ..

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్‌సేన్, హాస్యచిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కేవీ అనుదీప్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'ఫంకీ'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తు న్నారు. ఈ మూవీ టీజర్ తాజాగా విడుదలైంది.అనుదీప్ దర్శకత్వంలో వినోదం ఏ స్థాయిలో ఉంటుందో తెలిపేలా ఎంతో హాస్యభరితంగా ఉన్న ఈ టీజర్ సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని పెంచేలా ఉంది. అనుదీప్ ఈసారి 'జాతిరత్నాలు' కన్నా రెట్టింపు వినోదాన్ని అందించబోతున్నారని స్పష్టంగా తెలుస్తోంది.

# అరిలో నటించడం గర్వంగా ఉంది



వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. 'పేపర్ బాయ్' చిత్రంతో దర్శకుడిగా ప్రతిభ చాటిన జయశంకర్ వంగ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస్ రామిరెడ్డి, డీ శేషురెడ్డి మారంరెడ్డి, డాక్టర్ తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్‌రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఏషియన్ సురేశ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10న రాబోతోంది.ఈ సందర్భంగా నిర్వహించిన మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పలువురు రాష్ట్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ.. "పురాణా ఇతిహాసాల గురించి చిన్నప్పుడు అమ్మ చెప్పేది. జయశంకర్ అరిషడ్వర్గాల నేపథ్యంగా సినిమా అని చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. నా 50 ఏళ్ల నట జీవితంలో అరి లాంటి చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నా.ఇలాంటి గొప్ప సినిమాను అందరూ థియేటర్లలో చూసి ఆదరించాలి" అన్నారు. చిత్ర దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ.. "అరి' సినిమా మనల్ని మనం చూసుకునే అద్దం లాంటిది. ఈ అరిషడ్వర్గాల కాన్సెప్ట్‌ను ఎంతోమంది సద్గురులను కలిసి ఒక ఎంటర్‌టైనింగ్‌గా ఈ చిత్రంలో రూపొందించాను. ఈ సినిమా చూసి బయటకు వచ్చిన తర్వాత మిమ్మల్ని మీరు ప్రశ్నించుకుంటారు" అన్నారు.

# నాకు రొమాంటిక్ కథల్లో నటించడం ఇష్టం



సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న చిత్రం 'తెలుసు కదా'. ఇందులో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్లు. మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ సినిమాతో ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీనిధి శెట్టి విలేకరులతో ఈ సినిమా విశేషాలను పంచుకుంది. నాకు రొమాంటిక్ స్టోరీస్ చేయడం ఇష్టం. 'తెలుసు కదా'లో ప్రేమ, భావోద్వేగాలు, నవ్వులు, పాటలు వంటి అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయి. నీరజ చాలా సాఫ్ట్, సపోర్టివ్. చాలా పాషన్‌తో సినిమా చేశారు. ఆమె విజ న్ ప్రేక్షకులకు కచ్చితంగా కనెక్ట్ అవుతుంది.

# 'ఫంకీ' టీజర్.. ఫన్ ఫుల్!



హీరో విశ్వక్ సేన్, దర్శకుడు కేవీ అనుదీప్ కాంబోలో రూపొందుతున్న తాజాచిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ టీజర్ తాజాగా విడుదలైంది. ఈ చిత్రంలో దర్శకుడి పాత్రను పోషిస్తున్నట్టు టీజర్ ద్వారా తెలుస్తోంది. ఇందులో విశ్వక్ సరికొత్తగా కనిపిస్తుండగా, కథానాయిక కయాదు లోహర్ అందంతో కట్టిపడేసింది.వీరి జోడి కొత్తగా, ఉత్సాహంగా కనిపిస్తూ.. తెరకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. టీజర్ లో భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తనదైన నేపథ్య సంగీతంతో ప్రతి షాట్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. అనుదీప్ దర్శకత్వం వహించిన 'జాతిరత్నాలు' ఏ స్థాయిలో నవ్వులను పంచిందో తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో నవ్వులను పంచనున్నట్టు టీజర్ చూస్తే తెలుస్తోంది. నవీన్ నూలి ఎడిటింగ్, రచయితలు అనుదీప్ కేవీ, మోహన్ సాటోల చమత్కారమైన హాస్య రచనా శైలి, సురేశ్ సారంగం కెమెరా పనితనం సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉన్నాయి.



## నవంబర్‌లో వృషభ....

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా చిత్రం 'వృషభ'. నంద కిషోర్ దీన్ని హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూ ర్, సీకే పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మాతలు. ఇటీవల విడుదలైన టీజర్‌తో భారీ అంచనాలు ఏర్పడిన ఈ సినిమా విడుదల తేదీని టీమ్ అధికారికంగా ప్రకటించింది.నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందీ చిత్రం. సమర్జిత్ లంకేశ్, రాగిణి ద్వివేది, నయన్ సారిక ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీతం అందిన్నారు. మలయాళం, తెలుగు భాషల్లో ఒకేసారి చిత్రీక రించబడిన ఈ సినిమా ను హిందీ, కన్నడ భాషల్లో నూ రిలీజ్ చేయనున్నారు.